నెరవేరని మాటలు

- కదలిక లేని తాడి తరలింపు
- ఊసేలేని ఉత్తరాంధ్ర సుజల స్రవంతి
- స్థానికులకు 75 శాతం ఉద్యోగాలు ఒట్టిదే
- సుగర్ ఫ్యాక్టరీలకు లేని మోక్షం
- నేడు జిల్లాకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి రాక
- 11 అంశాలపై సిఎమ్‌కు సిపిఎం లేఖ

ప్రజాశక్తి-అనకాపల్లి ప్రతినిధి

అనకాపల్లి జిల్లాలో ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి గురువారం నాటి అధికారిక పర్యటన చివరిది కానుంది. వైఎస్‌ఆర్ చేయూత చివరి విడత నిధుల పంపిణీ కార్యక్రమానికి జిల్లాను ఎంపిక చేసుకున్నారు. సిఎం జిల్లాకు రావడంతో దీర్ఘ, స్వల్పకాలిక సమస్యల్లో కొన్నింటికైనా పరిష్కారం లభిస్తుందన్న ఆశతో ప్రజలున్నారు. 2022 ఏప్రిల్ 28న సబ్బవరం మండలం పైడివాడ అగ్రహారంలో ఇళ్ల పట్టాల పంపిణీ కార్యక్రమంలో 'వారం పది రోజుల్లోనే తాడికి సంబంధించి అవసరమైన రూ.56 కోట్లు ఇచ్చి న్యాయం చేస్తాం' అని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారు. ఈ హామీ ఒకడుగూ ముందుకు కదలలేదు. ఎన్నికలకు ముందు అధికార సభ కావడంతో కశింకోట మండలం, పిసినికాడ చేయూత కార్యక్రమంలో ఇచ్చే హామీలకు విలువ ఉంటుందన్న అభిప్రాయంతో ప్రజలున్నారు. పరవాడ ఔషధ కంపెనీలకు వందమీటర్ల దూరంలోవున్న తాడి తరలింపు అంశం దశాబ్ధమున్నరగా ఉంది. కంపెనీల కాలుష్యంతో భూ గర్భజలాలు కలుషితమై తాగడానికి మంచినీరు ఊర్లో దొరకని దీనావస్థలో తాడి ప్రజలు బతుకుతున్నా, ఏ ప్రభుత్వమూ కనీస జాలి చూపలేదు. తాడి, చినతాడి, బిసికాలనీ కుటుంబాలకు 2013 భూ సేకరణ చట్టం ప్రకారం పరిహారం చెల్లించి సురక్షిత ప్రాంతానికి తరలించాలన్న సదాలోచన చేయలేదు. తాడిని తరలించాలన్న ప్రజల న్యాయమైన సమస్యను పరిష్కరించలేదుగాని, ర్యాంకీకి పరిశ్రమల వ్యర్థాల నిల్వకు 50 ఎకరాల భూమిని తాడి వద్ద ఆగమేఘాలపై కేటాయించి, ప్రజాభిప్రాయ సేకరణలో ల్యాండ్ ఫిల్ వద్దని ప్రజలు వ్యతిరేకించినా ఏర్పాటుకు ముందుకుసాగుతున్న తీరు విమర్శలకు తావిస్తోంది. ప్రజల ప్రాణాల కంటే ర్యాంకీ ప్రయోజనాలు ముఖ్యమన్న అపవాదు ప్రభుత్వం మూటగట్టుకుంది.

ఔషధ కంపెనీల కాలుష్య సమస్యలతో ఈ ప్రాంత ప్రజల ఆరోగ్యాలు క్షీణిస్తున్నాయి. భద్రత ప్రమాణాలు పాటించకపోవడంతో జరుగుతున్న పరిశ్రమల ప్రమాదాలతో కార్మిక కుటుంబాలు భయంతో బతుకుతున్నాయి. సుదీర్ఘ చరిత్ర కల్గిన తుమ్మపాల, ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీలను ఆధునీకరించి నడిపిస్తామని ఎన్నికలకు ముందు హామీ ఇచ్చి, ప్రభుత్వంలోకి వచ్చాక తుమ్మపాలను తెరిపించలేదు సరికదా, నడిచిన ఏటికొప్పాక, తాండవ సుగర్ ఫ్యాక్టరీల క్రషింగ్‌ను నిలిపివేయడంతో చెరకు రైతుల జీవనాధారం దెబ్బతీసినట్లయింది. తుమ్మపాలతో మొదలుపెట్టి వరుస క్రమంలో ఫ్యాక్టరీల స్థిరాస్తులను అమ్మకానికి పెట్టాలన్న ప్రభుత్వ ప్రయత్నాలపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పనులు పూర్తిచేసి ఈ ప్రాంత వ్యవసాయ భూములను సస్యశ్యామలం చేస్తామన్న మాట నిలబెట్టుకోలేదు. పోలవరం ఎడమ కాలువ, సుజల స్రవంతి, ఏలేరు-తాండవ అనుసంధాన పనులు పూర్తయితే ఈ జిల్లా కరువుకాటకాల నుంచి బయటపడేది. ఈ ఐదేళ్ల కాలంలో సాగునీటి వనరుల కల్పనకు ప్రభుత్వం తరపున చేసిన ప్రయత్నమేమీ లేకపోవడంతో జిల్లా రైతులకు కష్టాలు తప్పడంలేదు. పరిశ్రమల్లో 75 శాతం ఉద్యోగాలు స్థానికులకు ఇవ్వాలన్న జిఒ అమలుకు నోచుకోలేదు. విద్యార్హతలు కల్గిన స్థానిక యువతకు ఉద్యోగాలు ఇవ్వడానికి పరిశ్రమల యాజమానులు ముందుకురావడంలేదు. ఉద్యోగాలు కల్పించే జోక్యం ప్రభుత్వం వైపు నుంచి లేకపోవడంతో పరోక్షంగా యాజమానులకు సహకరించినట్లవుతుంది.

ఇదీ సిఎం షెడ్యూల్

ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి గురువారం అనకాపల్లి జిల్లాకు రానున్నారు. విమానంలో ఉదయం 10.20 గంటలకు విశాఖ ఎయిర్‌పోర్టుకు వస్తారు. అక్కడి నుంచి హెలికాప్టర్‌లో బయలుదేరి 10.45 గంటలకు కశింకోట మండలం ఎంపిడిఒ కార్యాలయం వద్ద ఏర్పాటుచేసిన హెలిప్యాడ్‌కు చేరుకుంటారు. స్థానిక ప్రజాప్రతినిధులతో 10.50 నుంచి 11 గంటల వరకు మాట్లాడతారు. అక్కడ నుంచి రోడ్డు మార్గంలో 11.15 గంటలకు పిసినికాడ సభా స్థలికి చేరుకుంటారు. సభలో గంటపాటు ప్రసంగించనున్నారు. అనంతరం వైఎస్‌ఆర్ చేయూత చివరి విడత నిధుల పంపిణీ బటన్ నొక్కి ప్రారంభిస్తారు. ఇక్కడ నుంచి మధ్యాహ్నం 12.55 గంటలకు బయలుదేరి వెళ్తారు.

జిల్లాకు ప్రత్యేక నిధులు కేటాయించాలి : సిపిఎం

జిల్లా అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చొరవతీసుకొని నిధులు విడుదల చేయాలని సిపిఎం డిమాండ్ చేసింది. ప్రభుత్వ కార్యాలయాల శాశ్వత భవన నిర్మాణాలు సహా మూతపడ్డ మూడు సుగర్ ఫ్యాక్టరీలు తెరిపించడానికి తగిన చర్యలు తీసుకోవాలని పేర్కొంది. జిల్లాకు సిఎం వస్తున్న సందర్భంగా 11 జిల్లా ప్రధానాంశాలపై ముఖ్యమంత్రికి సిపిఎం జిల్లా కార్యదర్శి కె.లోకనాథం బుధవారం లేఖ రాశారు. "బెల్లం రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలి. ఫార్మా కంపెనీల్లో బఫర్‌జోన్, గ్రీన్‌బెల్ట్ నిబంధనలను తుంగలోకి తొక్కి, వ్యర్థ రసాయనాలు శుద్ధిచేయకుండా సముద్రంలోకి ర్యాంకీ యాజమాన్యం విడిచిపెట్టడంతో మత్స్యకారులకు జీవనోపాధి దెబ్బతింటోంది. ఎన్ఎఒబి నిర్వాసితులకు చట్ట ప్రకారం పరిహారం అందజేయాలి. నక్కపల్లి మండలంలో విసిఐసి నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్టం ప్రకారం ప్యాకేజీ చెల్లించాలి. జిరాయితీ భూములతో సమానంగా డి పట్టాదారులకు, సాగుభూములకు నష్టపరిహారం చెల్లించాలి. వ్యవసాయ కార్మికులకు ప్యాకేజీ ఇవ్వాలి. నాన్‌షెడ్యూల్ మండలాలను ఐదో షెడ్యూల్‌లో చేర్చాలి. ఐటిడిఎ ఏర్పాటు చేయాలి. గిరిజనులకు ఆర్ఒఎఫ్ఆర్ కింద పట్టాలివ్వాలి. అనకాపల్లి ఎన్టీఆర్ ఆసుపత్రిని 500 పడకలుగా తీర్చిదిద్దాలి. శారద నదిపై పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టు (పిఎస్‌పి) ప్రతిపాదన విరమించుకోవాలి." అని లేఖలో లోకనాథం పేర్కొన్నారు.

విశాఖ విజన్ కాదు.. ఎన్నికల డాక్యుమెంటు

సిపిఎం జిల్లా కార్యదర్శి జగ్గునాయుడు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ముఖ్యమంత్రి జగన్‌మోహనరెడ్డి విశాఖలో విడుదల చేసిన డాక్యుమెంటు విశాఖ విజన్ కాదని ఎన్నికల విజన్‌గా ఉందని సిపిఎం విశాఖ జిల్లా కార్యదర్శి ఎం.జగ్గునాయుడు విమర్శించారు. విశాఖను ఆర్థిక అభివృద్ధి ఇంజనులా మార్చే బాధ్యత తమ ప్రభుత్వానిదని సిఎం ప్రకటించారని, నవ్యాంధ్రప్రదేశ్‌లో విశాఖపట్నం ఇప్పటికే ఆర్థిక రాజధానిగా విరాజిల్లుతోందని తెలిపారు. దీనికి కారణం ప్రభుత్వరంగ సంస్థలని పేర్కొన్నారు. ఇవి లక్షల మందికి పర్మినెంటు, ప్రైవేటు, అసంఘటిత, సేవా రంగాల్లో ఉపాధి కల్పిస్తున్నాయని తెలిపారు. రాష్ట్రంలో గాజువాక తలసరి ఆదాయంలో ఎక్కువగా ఉండటానికి విశాఖ స్టీల్‌ప్లాంటు కారణమని పేర్కొన్నారు. అటువంటి స్టీల్‌ప్లాంటును, ప్రభుత్వరంగాన్ని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అమ్మకానికి పెడితే వైసిపి ప్రభుత్వం అడ్డుకోవడం లేదు సరికదా దాసోహం అవుతోందని విమర్శించారు. స్టీల్ ప్లాంటును, ప్రభుత్వరంగాన్ని కాపాడకుండా విశాఖ ఆర్థిక అభివృద్ధి ఎలా సాధ్యమని ప్రశ్నించారు. వివిధ ప్రభుత్వ రంగ సంస్థలు, కార్యాలయాల్లో వేల సంఖ్యలో ఉన్న ఖాళీలను భర్తీ చేయకుండా యువత అభివృద్ధి ఎలా సాధ్యం? అని ప్రశ్నించారు.

వచ్చే పదేళ్లలో రూ.1.5 లక్షల కోట్లు పెట్టుబడులకు వేదికగా విశాఖను తీర్చిదిద్దుతామని సిఎం గొప్పగా చెప్పారని, గత ఐదేళ్ల కాలంలో ఏమిచేసారని ప్రశ్నించారు. గత ఏడాది నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్ సమ్మిట్‌లో 13 లక్షల కోట్లకు 352 ఎంఒయులు జరిగి 6 లక్షల మందికి ఉపాధి లభించిందని ప్రకటించడం వాస్తవమేనా? ఇన్ని ఉద్యోగాలు వచ్చాయా? అని ప్రశ్నించారు. జగన్ ప్రభుత్వానికి ఏ మాత్రం చిత్తశుద్ధి ఉన్నా ఈ ఉద్యోగాలు ఏయే సంస్థల్లో వచ్చాయో వివరాలు తక్షణమే ప్రకటించాలని డిమాండ్‌చేశారు. లేదంటే ఇది పేపర్లలో ఉద్యోగాలు గానే ప్రజలు భావిస్తారని ఎద్దేవా చేశారు. విశాఖ జిల్లాలో కొన్ని వేల మంది కార్మికులకు ఉపాధి కల్పిస్తున్న చిన్న, మధ్యతరహా పరిశ్రమలు నేడు సంక్షోభంలో ఉన్నాయని, వీటిలోని కార్మికులకు కార్మిక చట్టాలు అమలు కావడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం కార్పొరేట్లకు, విదేశీ పారిశ్రామిక వేత్తలకు రాయితీలు ఆపి, స్థానిక చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు రాయితీలు పెంచాలని కోరారు. ఇవి చేయకుండా విశాఖ అభివృద్ధి జరుగుతుందా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి విశాఖ అభివృద్ధికి చిత్తశుద్ధితో కృషి చేయాలని డిమాండ్ చేశారు. వాస్తవాలు, నిజాయితీతో కూడిన విజన్ ఉండాలని, లేదంటే ఇది ఎన్నికల విజన్‌గానే ప్రజలు భావిస్తారని పేర్కొన్నారు.

విమ్స్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ, బర్న్ విభాగాలు ప్రారంభం

ప్రజాశక్తి-ఆరిలోవ : ఆరిలోవ హెల్త్‌సిటీ పరిధిలో ఉన్న విశాఖ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (విమ్స్)లో అత్యాధునిక పరికరాలతో కూడిన గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం, బర్న్స్ వార్డును విశాఖ జిల్లా కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విమ్స్‌లో మెరుగైన, నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయన్నారు. గడిచిన రెండేళ్లుగా విమ్స్ ఆసుపత్రి అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం విశేష కృషి చేస్తోందని తెలిపారు. ఇప్పటికే అవసరమైన వైద్యులు, పారామెడికల్, ఇతర సిబ్బందిని పూర్తిస్థాయిలో నియమించినట్లు చెప్పారు. తద్వారా అన్ని రకాల సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు విమ్స్ హాస్పటల్‌లో అందుబాటులోకి వచ్చాయన్నారు. గడిచిన రెండేళ్లగా ఒపి, ఐపి మూడింతలు పెరిగినట్లు తెలిపారు.

రూ .2కోట్లతో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగం

అత్యాధునిక వైద్య పరికరాలతో కూడిన గ్యాస్ట్రోఎంట్రాలజీ విభాగం విమ్స్ ఆసుపత్రిలో అందుబాటులోకి వచ్చిందని కలెక్టర్ మల్లికార్జున తెలిపారు. ఇందుకోసం రూ.2 కోట్లు ఖర్చు చేయగా ప్రభుత్వం రూ.1.44 కోట్లు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ రూ.53 లక్షల విలువైన పరికరాలను అందజేసినట్లు వివరించారు. వీటి ద్వారా గ్యాస్ట్రోఎంట్రాలజీకి సంబంధించిన సర్జరీలను, వైద్య పరీక్షలను సులభంగా రోగులకు అందించవచ్చని తెలిపారు. ఈ విభాగానికి సంబంధించి ఇద్దరు గ్యాస్ట్రోఎంట్రాలజీ, ఒక సర్జికల్ గ్యాస్ట్రోఎంటరాలజీ వైద్యులు విమ్స్‌లో అందుబాటులో ఉన్నారని వివరించారు

విమ్స్‌లో గ్యాస్ట్రోఎంటరాలజీ విభాగాన్ని ప్రారంభిస్తున్న విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున

18 బెడ్స్ తో బర్న్స్ వార్డు

అగ్ని ప్రమాదంలో కాలిపోయిన రోగులు కోసం విమ్స్ ఆస్పత్రిలో అత్యాధునిక సదుపాయాలతో 18 బెడ్స్ అందుబాటులోకి తెచ్చినట్లు కలెక్టర్ తెలిపారు. ఈ వార్డులో 40 శాతం కంటే తక్కువ కాలిన వారికి చికిత్స చేయనున్నట్లు వివరించారు.

ఆరోగ్యశ్రీ ద్వారా ఉచిత వైద్య సేవలు..

విమ్స్ ఆసుపత్రిలో అన్ని రకాల సర్జరీలు, ఇతర వైద్య సేవలను ఆరోగ్యశ్రీ ద్వారా ఉచితంగా చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. కార్పొరేట్ ఆసుపత్రికి దీటుగా అభివృద్ధి చేసినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె. రాంబాబు, ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

భూసమస్యల స్పందనకు 191 ఫిర్యాదులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : భూ కబ్జాలు, ఇతర భూ తగాదాల సమస్యలపై ఫిర్యాదులు కొరకూ బుధవారం విశాఖ పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ నిర్వహించిన స్పందనకు 191 ఫిర్యాదులు వచ్చాయి. ముఖ్యంగా బహుళ విక్రయాలు, సరిహద్దు వివాదాలు, తప్పుడు ఒప్పందాలు, కోర్టు ఉత్తర్వులు, నాన్ రెన్యువల్ ఆఫ్ లీజ్ లాండ్/ఫ్లాట్, రికార్డ్ ఆఫ్ రైట్స్, అడ్వాన్స్‌డ్ పేమెంట్స్, ఇంజెక్షన్ ఆర్డర్స్, ప్రభుత్వ లేదా ప్రైవేటు భూమి ఆక్రమణ, ప్రభుత్వ లేదా ప్రైవేటు భూ సేకరణలు, ఇనాం భూములు, టీనాన్సీభూములు, మ్యుటేషన్ లేకుండా సేల్ డీడ్, స్థితి యొక్క క్యూ కోర్టు ఉత్తర్వులు, నకిలీ లేదా అనుకరించిన డాక్యుమెంట్లు, విక్రయ పత్రాలు, తనఖా డాక్యుమెంట్లు వంటి సమస్యలపై బాధితులు ఫిర్యాదు చేశారు. అన్ని పోలీస్ స్టేషన్లకు కలిపి 191 ఫిర్యాదులు వచ్చినట్లు పోలీసు అధికారులు ప్రకటించారు. ఫిర్యాదులపై ఉన్నతాధికారులు త్వరితగతిన విచారణ జరిపి, బాధితులకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీచేయనున్నట్లు పేర్కొన్నారు.

నిరసన తెలుపుతున్న ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు

బాలికపై లైంగిక దాడికి పాల్పడిన
టీచర్‌ను కఠినంగా శిక్షించాలి

ప్రజాశక్తి -మునగపాక : అభం శుభం తెలియని పసిపిల్లపై లైంగిక దాడికి పాల్పడ్డ ఉపాధ్యాయుడు శివకోటి దుర్గాప్రసాద్‌ను కఠినంగా శిక్షించాలని ఐద్వా, ఎస్ఎఫ్ఐ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు స్థానిక దళిత కాలనీలోని బాధిత కుటుంబాన్ని ఐద్వా నాయకులు పి.మాణిక్యం, డిడి వరలక్ష్మి, ఎస్ఎఫ్ఐ నాయకులు రమణ, తరుణ్ తదితరులు బుధవారం పరామర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో ఊసరవెల్లిగా మసలుతూ పసి పిల్లలపై అత్యాచారాలు చేస్తున్న ఘటనలు అడపా దడపా జరుగుతూనే ఉన్నాయన్నారు. ఘటనపై సమగ్ర విచారణ జరిపించి, దోషిని కఠినంగా శిక్షించాలని, లేకుంటే పెద్ద ఎత్తున ఆందోళ చేస్తామని హెచ్చరించారు.

ఐద్వా మండల కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని గొర్లివానిపాలెం జేఎన్ఎన్‌యుఎంఆర్ కాలనీలో బుధవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా జెండా ఆవిష్కరణ చేశారు. అనంతరం ఐద్వా పరవాడ మండల కమిటీ ఎన్నిక జరిగింది. ఐద్వా మండల అధ్యక్షులుగా శ్రీదేవి, కార్యదర్శిగా పెట్ట శివ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా ఐద్వా అనకాపల్లి జిల్లా అధ్యక్షురాలు పి.మాణిక్యం మాట్లాడుతూ మహిళల హక్కుల్ని పటిష్టంగా అమలు చేయాలని, స్త్రీ పురుషుల సమానత్వం కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆడారి భవాని, జి.తిరుపతమ్మ, వై.నాగలక్ష్మి, బి.కుమారి, టి.లావణ్య, ఇ.మరియమ్మ, ఈ.సంతోషి, బొత్స యమునా తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు ఇష్టపడి చదవాలి

ప్రజాశక్తి- దేవరాపల్లి : ప్రతి విద్యార్థి కష్టపడి కాకుండా ఇష్టపడి చదివి మంచి మార్కులు తెచ్చుకోవాలని ఎంఈఓ, ప్రభుత్వ ఉన్నత పాఠశాల హెచ్ఎం పడాల్‌దాస్ అన్నారు. బుధవారం పాఠశాలలో 10వ తరగతి విద్యార్థులకు హాల్ టికెట్లు ఇచ్చే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని విద్యార్థులంతా శతశాతం ఉత్తీర్ణుల అవ్వాలని సూచించారు.

75వ రోజుకు న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి-అనకాపల్లి : భూమి యాజమాన్య హక్కు చట్టాన్ని రద్దు చేయాలని కోరుతూ అనకాపల్లి కోర్టు బిల్డింగ్ వద్ద న్యాయవాదులు చేస్తున్న రిలే నిరాహారదీక్షలు బుధవారం నాటికి 75వ రోజుకు చేరుకున్నాయి. కార్యక్రమంలో మళ్ళ మాధవరావు, ఎస్‌విఆర్ చార్యులు, ఎస్ నూకరాజు, సాయిలక్ష్మణ్, సుధాకర్, ఎం. గౌరీశంకర్ చోడవరం, వివి నగేష్ పిఠాపురం, మళ్ల కుమార్, రాజు, కనిశెట్టి సురేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సీతారాముల తీర్థ మహోత్సవం

ప్రజాశక్తి- సబ్బవరం : మండలంలోని వంగలి గ్రామంలో బుధవారం శ్రీసీతారాములు తీర్థ మహొూత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీ సీతారాములకు గ్రామ ప్రజలు ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేశారు. పలు సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ఆకుల శ్రీహేమగణేష్, ఆలయ కమిటీ ఛైర్మన్ తోట వెంకటేశ్వరరావు, సెక్రటరీ బలిరెడ్డి శివకుమార్, వాండ్ర శివ, జెట్టి బయలనాయుడు, కోట్ని అమ్మతల్లినాయుడు, వేపాడ సోమునాయుడు, గొర్లి అప్పలనాయుడు పాల్గొన్నారు.

సిఎం బహిరంగ సభను జయప్రదం చేయండి

ప్రజాశక్తి- అనకాపల్లి, కశింకోట : అనకాపల్లి- కసింకోట మధ్యన ఉన్న పిసినికాడలో గురువారం జరుగు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బహిరంగ సభను జయప్రదం చేయాలని వైసిపి అనకాపల్లి నియోజకవర్గం ఇన్‌ఛార్జి మలసాల భరత్‌కుమార్ పిలుపునిచ్చారు. బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ కార్యక్రమంలో 4వ విడత చేయూతకు బటన్ నొక్కే కార్యక్రమం సందర్భంగా ఈ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. కశింకోట ఎంపీడీవో కార్యాలయం వద్ద ఖాళీ స్థలంలో హెలిపాడ్ ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. పెద్ద ఎత్తున జన సమీకరణ చేయాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. రానున్న సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ గెలుపే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పని చేయాలని కోరారు.

ఉత్తరాంధ్ర సమస్యలపై సమాధానం చెప్పాలి

అనకాపల్లి : ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఉత్తరాంధ్ర సమస్యలపై సమాధానం చెప్పాలని మాజీ మంత్రి జనసేన టిడిపి అనకాపల్లి నియోజకవర్గం అభ్యర్థి కొణతాల రామకృష్ణ డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన బుధవారం ముఖ్యమంత్రికి బహిరంగ లేఖ రాశారు. జాబ్ క్యాలెండర్, మెగా డీఎస్సీ, ఉద్యోగులకు ఒకటవ తేదీన జీతాలు, సిపిఎస్ రద్దు, ఉత్తరాంధ్ర సుజల స్రవంతికి నిధుల కేటాయింపు, స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరగకుండా తీసుకుంటున్న చర్యలు, ఐదేళ్లలో సాగునీటి ప్రాజెక్టులకు బడ్జెట్లో నిధుల కేటాయింపు షుగర్ ఫ్యాక్టరీల తెరిపించడానికి తీసుకుంటున్న చర్యలు వంటి అంశాలపై ముఖ్యమంత్రి స్పందించాలని డిమాండ్ చేశారు.

ముఖ్యమంత్రి హామీలన్నీ నీటి మూటలే

అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్ ఇచ్చిన హామీలన్నీ నీటి మూటలేనని, అనకాపల్లి సభలో మాట్లాడే అర్హత ముఖ్యమంత్రికి లేదని టిడిపి జిల్లా అధ్యక్షులు బుద్ధ నాగజగదీశ్వరరావు అన్నారు. 2019కి ముందు ఎన్నికల సందర్భంగా అనకాపల్లి జిల్లాకు అమలు కాని హామీలు ఇచ్చి రైతాంగాన్ని సర్వనాశనం చేశారని, కార్మికులను నట్టేట ముంచారని ఆరోపించారు. స్థానిక పార్లమెంటరీ పార్టీ కార్యాలయంలో బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాలోని తాండవ, ఏటికొప్పాక, తుమ్మపాల సుగర్ ఫ్యాక్టరీలను వైసిపి ప్రభుత్వంలో మూసివేశారని తెలిపారు. పోలవరం ఎడమ కాలువ పూర్తి చేసి, రైవాడకు నీరు అందిస్తామని నాటి మాటలు నేటికీ అమలు చేయలేదన్నారు. సమావేశంలో టిడిపి నాయకులు డాక్టర్ కేకేవిఏ నారాయణరావు, కోట్ని రామకృష్ణ, మల్ల గణేష్ పాల్గొన్నారు.

ట్రాఫిక్ దారి మళ్లింపు

అనకాపల్లి : ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అనకాపల్లి మండలం పిసినికాడ బహిరంగ సభకు గురువారం హాజరవుతున్న నేపథ్యంలో ట్రాఫిక్ దారి మళ్లింపు చేసినట్టు జిల్లా ఎస్పీ కెవి.మురళీకృష్ణ బుధవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ప్రజల సౌకర్యార్థం భారీ వాహనాలు, కంటైనర్లు, టిప్పర్లు లారీలు తదితర వాహనాలను ఉదయం 9.30 నుండి మధ్యాహ్నం 2 గంటల వరకు ట్రాఫిక్ దారి మళ్లింపు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ సమయంలో విశాఖపట్నం నుండి తుని వైపు వెళ్లే వాహనాలు విశాఖపట్నం - లంకెలపాలెం జంక్షన్ - పరవాడ- అచ్యుతాపురం- ఎలమంచిలి - రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా తుని చేరుకోవాలని, తుని నుండి విశాఖపట్నం వైపు వెళ్లే వాహనాలు తుని - రేగుపాలెం జంక్షన్ - ఎలమంచిలి బైపాస్ - అచ్యుతాపురం - పరవాడ - లంకెలపాలెం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా విశాఖపట్నం చేరుకోవాలని సూచించారు. సబ్బవరం జాతీయ రహదారి మీదగా వచ్చే వాహనాలు అసకపల్లి - లంకెలపాలెం జంక్షన్ - పరవాడ - అచ్యుతాపురం - ఎలమంచిలి బైపాస్ - రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా తుని వైపు వెళ్లవచ్చని, చోడవరం నుండి తుని వైపు వెళ్లే వాహనాలు అనకాపల్లి బ్రిడ్జి - మునగపాక - పూడిమడక రోడ్డు - అచ్యుతాపురం జంక్షన్ - ఎలమంచిలి బైపాస్- రేగుపాలెం జంక్షన్ జాతీయ రహదారి మీదుగా తుని వైపు వెళ్లవచ్చని తెలిపారు.

విభజన హామీలపై సిఎం నోరు విప్పాలి

అనకాపల్లి : ఏపీ విభజన హామీలు సాధించటంలో వైసీపీ ప్రభుత్వం విఫలమైందని, గురువారం అనకాపల్లి సభలో ముఖ్యమంత్రి వీటిపై నోరు విప్పాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర నాయకులు మహంకాళి సుబ్బారావు డిమాండ్ చేశారు. ఎఐవైఎఫ్ ఆధ్వర్యాన బుధవారం అనకాపల్లి కొడుగంటి గోవిందరావు భవన్ నుంచి నాలుగు రోడ్ల కూడలి వద్ద అంబేద్కర్ విగ్రహం వరకు నిరసన ప్రదర్శన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర మెడలు వంచి విభజన హామీలను సాధిస్తానని పగల్బాలు పలికిన జగన్మోహన్‌రెడ్డి తన సొంత ప్రయోజనాల కోసం తెలుగోడి ఆత్మ గౌరవాన్ని ఢిల్లీ పెద్దల వద్ద తాకట్టు పెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ఎఐవైఎఫ్ నాయకులు గొంతిన ఉషా కిరణ్, వెంకట శ్రీను, చిన్నా, సత్తిబాబు, అప్పారావు, రాజేష్ పాల్గొన్నారు.

తృటిలో తప్పిన ప్రమాదం
విద్యుత్ స్తంభం విరిగి బైక్‌పై పడిన వైనం

ప్రజాశక్తి-కె.కోటపాడు : మండలంలోని చౌడువాడ గ్రామంలో బుధవారం ఉదయం విద్యుత్ స్తంభం విరిగి మోటర్ బైక్‌పై పడి పెను ప్రమాదం తప్పింది. స్థానికులు తెలిపిన వివరాలు ప్రకారం.... చౌడువాడ గ్రామంలో రావిశెట్టి సమీపంలో మోటార్ బైక్ మెకానిక్ షాపు వద్ద అదే గ్రామానికి చెందిన త్రిశూలం శ్రీనివాసరావు తన మోటార్ బైక్‌కి గాలి నింపేందుకు ఉంచాడు. ఈ సమయంలో ఎ.భీమవరం చెరుకు తూనిక కేంద్రం నుంచి గోవాడ సుగర్ ఫ్యాక్టరీకి చెరుకు లోడ్‌తో వెళ్తున్న లారీ విద్యుత్ స్తంభం వైర్లకు తగిలింది. దీంతో స్తంభం ఒక్కసారిగా విరిగి బైక్‌పై పడడంతో బైక్ పై కూర్చున్న శ్రీనివాసరావు తుళ్లి రోడ్డుపై పడిపోయాడు. ఆయన స్వల్ప గాయాలతో ప్రాణాపాయ స్థితి నుంచి బయటపడ్డాడు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - పరవాడ : మండలంలోని తానాం ప్రభుత్వ ఉన్నత పాఠశాలను ఇంటర్నేషనల్ బాకలోరియట్ అధికార బృందం బుధవారం సందర్శించింది. ఈ బృందం 1- బి, టీమ్ సీనియర్ కరిక్యులమ్ డిజైన్ మేనేజర్ ఆల్డో 1బి అసోసియేట్ మేనేజర్ మైఖేల్, రాష్ట్ర ఎస్సీ ఈఆర్‌టి ప్రొఫెసర్ ఆచార్య కేసీ రాజు, శ్రీనువాస్ పాఠశాలను సందర్శించి టీచర్లకు ఇచ్చే శిక్షణ కార్యక్రమాలు, విద్యార్థులను పరీక్షించే విధానం విశ్లేషణ, ఎల్ఐపి, డిఏఆర్ఎల్, టోఫెల్, విద్యార్థుల అకాడమీ ప్రోగ్రెస్‌పై ప్రభావం చూపే పలు అంశాలు గురించి పరిశీలించారు. పాఠశాల లైబ్రరీ, సైన్స్ ల్యాబ్, సోషల్ క్లబ్ వాటిలో జరిపే అంశాల గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంఈఓ-1 డి.దివాకర్, పాఠశాల హెచ్ఎం ఎన్‌కే శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

లో వోల్టేజీ సమస్యకు పరిష్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఎట్టకేలకు జీవీఎంసీ 84వ వార్డు కోట్ని వీధిలో వోల్టేజీ సమస్య పరిష్కారమైందని వైసిపి వార్డు ఇన్చార్జ్ కోరుకొండ రాఘవ అన్నారు. కోట్నివీధి, నాయి బ్రాహ్మణ వీధిలో ఎన్నో ఏళ్లగా లోవోల్టేజ్ సమస్యతో ప్రజలు ఇబ్బంది పడుతున్నారని, కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వేయాలని ప్రజా ప్రతినిధులకు, అధికారులకు చెప్పినప్పటికీ స్పందన రాలేదని పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి గుడివాడ అమర్నాథ్ దృష్టికి సమస్య తీసుకెళ్లగా వెంటనే స్పందించి ట్రాన్స్‌ఫార్మర్ వేయాలని అధికారులను ఆదేశించారని తెలిపారు. దీంతో కోట్ని వీధిలో 100 కేవి కొత్త ట్రాన్స్‌ఫార్మర్ వేసినట్లు వెల్లడించారు. కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఏఈ ఎం శ్రీనివాసరావు, పివి రాంబాబు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే లక్ష్యం

ప్రజాశక్తి- కశింకోట : గ్రామాలు అభివృద్ధే వైసిపి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అన్నారు. మండలంలోని కొత్తపల్లిలో సచివాలయ భవనం, జమ్మాదులపాలెం ఎంఎఫ్‌సిఏ భవనాన్ని బుధవారం మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రబుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ఎంపీపీ కలగ లక్ష్మీ గున్నయ్య నాయడు, జెడ్‌పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, అనకాపల్లి మార్కెట్ కమిటీ ఛైర్మన్ గొల్లవిల్ల శ్రీనివాసరావు, సర్పంచ్‌లు కరక రాజ్యలక్ష్మి శేషు, కర్ణం శ్యామ్‌సన్, ఎంపీటీసీ లక్ష్మి పాల్గొన్నారు.

భవనాలు ప్రారంభం

సబ్బవరం : మండలంలోని సబ్బవరం-2 సచివాలయం పరిధిలో ఆదిరెడ్డి పాలెంలో 23.94 లక్షలతో నూతనంగా నిర్మించిన రైతు భరోసా భవనాన్ని, మొగలిపురంలో 20.51 లక్షలతో నూతనంగా నిర్మించిన వెల్ నెస్ భవనాలను పెందుర్తి ఎమ్మెల్యే అన్నంరెడ్డి అదీప్ రాజ్ బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో ఎంపీపీ బోకం సూర్యకుమారి రామునాయుడు, ఎంపీటీసీ బైలపూడి దేముడుబాబు, వైసిపి నాయకులు గొంప దేముడు, సబ్బవరపు నారాయణమూర్తి, ఐడి బాబు, యడ్ల నాయుడు, బోను నాయుడు, కోటాన కోటయ్య, కోటాన సత్తిబాబు, మడ్డు సూర్యనారాయణ, గొర్లి కనకం, బైలపూడి సత్యం, జెట్టి హేమంత్ పాల్గొన్నారు.

తాడి తరలింపు కోసం కృషి

ప్రజాశక్తి- పరవాడ : ఫార్మాసిటీ కాలుష్య బాధిత గ్రామం తాడిని తరలించేందుకు కృషి చేయనున్నట్లు ఆ గ్రామానికి చెందిన బంతికోరు గోవిందు ప్రకటించారు. తాడి గ్రామంలో బుధవారం జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఫార్మాసిటీ వల్ల తమ ప్రాంతంలో నేల, నీరు, గాలి కాలుష్యంతో నిండిపోయాయని వాపోయారు. ఈ సమస్యను పరిష్కరించుకునేందుకు మరో మార్గం కనిపించడం లేదని, అందుకే వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా పోటీలో దిగాలని నిర్ణయించుకున్నామని తెలిపారు. తాడి తరలింపు ప్రధాన అజెండాగా ఎన్నికల్లో పోటీ చేస్తానన్నారు. ఆయనకు పరిసర గ్రామాల నుండి పలువురు నాయకులు మద్దతు తెలిపారు.

రోడ్డు మరమ్మతు పనుల పరిశీలన

ప్రజాశక్తి -అచ్యుతాపురం : అచ్యుతాపురం -అనకాపల్లి రోడ్డు మనమ్మతుల పనులను సిపిఎం డివిజన్ కన్వీనర్ ఆర్.రాము బుధవారం సాయంత్రం పరిశీలించారు. అచ్చుతాపురం జంక్షన్‌లో గొయ్యిలు పడిన వాటిలో నల్ల పిక్క వేసి పూడ్చే పనులు చేపట్టారు. పనులు చేస్తున్న పనితీరును నాణ్యత ప్రమాణాలను రాము పరిశీలించారు. సిపిఎం ప్రజా పోరాటాలతో రహదారి పునర్నిర్మాణం, మరమ్మతు పనులు చేపట్టిన ఆర్ అండ్ బి అధికారులకు సిపిఎం తరపున ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా గొయ్యిలు కప్పడంతో సరిపెట్టక శాశ్వతమైన నిర్మాణ పనులు చేపట్టాలని రాము డిమాండ్ చేశారు.

బలిరెడ్డి సత్యారావు విగ్రహావిష్కరణ

ప్రజాశక్తి చోడవరం : మాజీ మంత్రి, చోడవరం మాజీ శాసనసభ్యులు బలిరెడ్డి సత్యారావు విగ్రహాన్ని బుధవారం ఆయన స్వగ్రామం మండలంలో పిఎస్.పేట గ్రామంలో ప్రభుత్వ విప్, ప్రస్తుత ఎమ్మెల్యే కరణం ధర్మశ్రీ ఆవిష్కరించారు. సత్యారావు ఎక్కడ అవినీతికి తావు లేకుండా రాజకీయ జీవితాన్ని గడిపారని, ప్రత్యర్థుల పట్ల ఆయన ఎప్పుడూ విమర్శలను ఎదుర్కోలేదని పలువురు ప్రముఖులు కొనియాడారు. కార్యక్రమంలో వైసిపి నాయకులు చొక్కాకుల వెంకట్రావు, మహాలక్ష్మి నాయుడు, సేనాపతి సత్యారావు, దొడ్డి వెంకటరావు, బిజెపి నాయకులు ఏఆర్‌జి శర్మ, ఈర్లే శ్రీరామమూర్తి, పంచాయతీరాజ్ డిఈ డిఎస్ ప్రసాద్ పాల్గొన్నారు.

మత్స్యకారులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

ప్రజాశక్తి -అచ్యుతాపురం : మత్స్యకారులకు గత ఎన్నికలలో ఇచ్చిన హామీలు నెరవేర్చాలని జనసేన పార్టీ నాయకుడు సిహెచ్ అప్పారావు బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ఎన్నికలలో అప్పటి ప్రతిపక్ష నేతగా పూడిమడక గ్రామానికి విచ్చేసిన జగన్మోహన్ రెడ్డి, వైసిపి జిల్లా అధ్యక్షులు బొడ్డేడ ప్రసాదు మత్స్యకారులకు ప్యాకేజీ, ఉపాధి తదితర సమస్యలపై హామీలు ఇచ్చారని, కాని నేటికీ వాటిని నెరవేర్చలేదని పేర్కొన్నారు. వీటిపై సిఎం స్పందించాలని కోరారు.

మహిళా నాయకత్వానికి ప్రోత్సాహం

● గీతం అధ్యక్షుడు ఎమ్.శ్రీభరత్

మహిళా దినోత్సవ వేడుకలలో శ్రీభరత్

ప్రజాశక్తి -మధురవాడ: మహిళలు మానసికంగా దృఢంగా ఉంటే ఎలాంటి అవరోధాలనైనా అధిగమించి, జీవితాన్ని విజయవంతంగా ముందుకు సాగుతారని గీతం అధ్యక్షుడు ఎమ్. శ్రీభరత్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం మహిళా సాధికారిక విభాగం ఆధ్వర్యంలో బుధవారం హెల్త్‌వాక్‌లో భాగంగా. మహిళా అధ్యాపకులు, విద్యార్థులతో గీతం ప్రాంగణంలో కాలినడకన ర్యాలీగా నడిచారు. అనంతరం మాట్లాడుతూ.. గీతంలోని కీలక విభాగాలలో మహిళా నాయకత్వాన్ని ప్రోత్సహిస్తున్నామన్నారు. అంతరిక్షం నుంచి వాణిజ్య రంగం వరకు ప్రతిభను చాటుతున్న మహిళలను విద్యార్థులు స్ఫూర్తిగా తీసుకుని జీవితంలో ఉన్నత స్థానాలకు చేరాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గీతం కార్యదర్శి ఎమ్.భరద్వాజ, జిమ్సర్ ప్రొ వైస్‌ఛాన్సలర్ డాక్టర్ బి. గీతాంజలి, గీతం మహిళా సాధికారిక విభాగం ఛైర్‌పర్సన్ డాక్టర్ వి.బి. శ్రీవిద్య, స్టూడెంట్ లైఫ్ డీన్ డాక్టర్ బాలాకుమార్ పాల్గొన్నారు. మహిళా దినోత్సవ వేడుకలలో భాగంగా గీతంలో మహిళలు తయారు చేసిన వివిధ ఉత్పత్తులను ప్రదర్శనగా ఉంచారు.

అభివృద్ధి పనులకు శంకుస్థాపన

శంకుస్థాపన చేస్తున్న మేయర్,ఎంపీ ఎంవివి

ప్రజాశక్తి - ఆరిలోవ : జివిఎంసి 12వ వార్డులో పలు అభివృద్ధి పనులకు కార్పొరేటర్ అక్కరమాని రోహిణీ రామన్ ఆధ్వర్యంలో బుధవారం శంకుస్థాపన చేశారు. శ్రీకాంత్‌నగర్ లేఅవుట్ లో రూ24.78 లక్షలతో మెస్ ఫెన్సింగ్, న్యూ శాంతినగర్ కొండవాలు ప్రాంతంలో రూ. 6.61 లక్షలతో రక్షణ గోడనిర్మాణానికి నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి, విశాఖ ఎంపీ తూర్పు నియోజకవర్గం సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ శంకుస్థాపన చేశారు.కార్యక్రమంలోవైసిపి నాయకులు వైల్డ్ లైఫ్ వార్డెన్ సత్తి మందారెడ్డి, కన్నేటి సుబ్బారెడ్డి, సూర్యారావు, హుస్సేన్, మోహన్, అర్జున్, సత్య నారాయణ, శ్రీను, రాజు, ప్రసాద్ , అప్పారావు, వరహాలు పాల్గొన్నారు.

భూ వివాదాలపై పోలీసు స్పందన

భీమిలిలో ఫిర్యాదులు స్వీకరిస్తున్న డిసిపి మణికంఠ

ప్రజాశక్తి - భీమునిపట్నం : స్థానిక పోలీస్ స్టేషన్ పరిధిలో భూ కబ్జాలు, తగాదాల పరిష్కారానికి సిపి ఆదేశాల మేరకు ప్రత్యేక గ్రీవెన్స్ నిర్వహించారు. శాంతిభద్రతల డిసిపి-1 మణికంఠ ఛందోల్ పాల్గొని, స్వయంగా బాధితుల నుంచి ఫిర్యాదులు స్వీకరించారు

ఆనందపురం: నగర పోలీసు కమిషనర్ ఎ.రవిశంకర్ ఆదేశాలతో భూతగదాలపై ఆనందపురం పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన స్పందనకు 13 ఫిర్యాదులు వచ్చాయి, స్పెషల్ బ్రాంచ్ ఎడిసిపి వెంకటరావు పాల్గొని అర్జీలు స్వీకరించారు. ఆయా సమస్యలను పోలీస్ కమిషనరేట్ ద్వారా కలెక్టరేట్‌కు అక్కడి నుంచి మండల రెవెన్యూ కార్యాలయాలకు పంపి పరిష్కారానికి చర్యలు చేపడతామన్నారు. సిఐ తిరుపతిరావు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం పోలీస్‌స్టేషన్‌లో భూవివాదాలపై నిర్వహించిన ప్రత్యేక గ్రీవెన్స్‌లో నార్త్ ఎసిపి బి సునీల్ పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. మండలంలో రేవిడి పంచాయతీ రౌతుపాలెం, అనంతవరం, మద్ది, గద్దపేట, అయినాడ ఐదు పంచాయతీల నుంచి ఫిర్యాదుల వచ్చాయి.

బయోమెట్రిక్‌కు వ్యతిరేకంగా పోరాటం

● ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నిర్ణయం

సమావేశంలో మాట్లాడుతున్న పరిరక్షణ కమిటీ చైర్మన్ ఆదినారాయణ

ప్రజాశక్తి-ఉక్కునగరం : విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ కాకుండా మూడేళ్లుగా చేస్తున్న ఉద్యమాన్ని అణిచివేసేందుకు చేస్తున్న కుట్రలో భాగంగా ప్రవేశపెట్టిన బయోమెట్రిక్‌కు ఎవరూ రిజిస్ట్రేషన్ చేసుకో వద్దని ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ నేతలు పిలుపునిచ్చారు. బుధవారం ఉక్కునగరంలో కో-కన్వీనర్ ఎన్. రామచంద్రరావు అధ్యక్షతన సమావేశమైన పోరాట కమిటీ పలు నిర్ణయాలు, తీర్మానాలు చేసింది. ఈసందర్భంగా పోరాట కమిటీ చైర్మన్ డి ఆదినారాయణ మాట్లాడుతూ, ఈ నెల 8 నుంచి ఉక్కు కార్మికులంతా బయో మెట్రిక్ హాజరు కాకుండా, పాతపద్ధతిలోనే సంతకాలు చేయాలని కోరారు. దీనిపై గురువారం సిఐ,సిసిపి కార్యాలయం వద్ద పోరాట కమిటీ నేతలంతా మరోమారు సమావేశమై అన్ని విభాగాల హెడ్‌లను కలిసి, బయోమెట్రిక్‌ను ఇప్పుడే అమలు చేయవద్దని చెప్పాలని నిర్ణయించారు.

కాంట్రాక్టు కార్మికులు బయోమెట్రిక్ రిజిస్ట్రేషన్ చేసుకోకుంటే, పాస్‌లు రెన్యువల్ చేయబోమని భయభ్రాంతులకు గురిచేయడం తగదని, దీనిపై ప్లాంట్ వ్యాప్తంగా ప్రచారం చేయాలని తీర్మానించారు. వేతన ఒప్పందం అమలులో మూడేళ్లుగా కుంటి సాకులతో కాలయాపన చేస్తున్న యాజమాన్య వైఖరిని తప్పుబట్టారు. సమావేశంలో పోరాటకమిటీ కన్వీనర్ కెఎస్ఎన్. రావు, కో-కన్వీనర్ జె.అయోధ్య రాం, సత్యం విల్లా రామ్మోహన్ కుమార్, ఎ.మసేనరావు, జె.నరేష్‌కుమార్, జి. గణపతిరెడ్డి, డివి రమణ రెడ్డి, వి.శ్రీనివాస రావు, పుల్లయ్య జె.ముత్యాలు, దాలి కె.శ్రీనివాసనాయుడు, పిఎస్ఆర్ లక్ష్మణ నాయుడు, జిఆర్‌కె.నాయుడు, జెవి నరేష్ కుమార్, యు రామస్వామి, పి శ్రీనివాస రాజు, దొమ్మేటి అప్పారావు, కరణం సత్యారావు, ఇందల శివకుమార్, కోరాడ వెంకటరావు, నమ్మి సింహాద్రి, అట్టా అప్పారావు, యు అప్పలరాజు, జి పుల్లారావు, జి అచ్చిబాబు, డి రాజా, ఎమ్ ప్రసాద్, రామకృష్ణ పాల్గొన్నారు.

'ఆడారి' సొంత నిధులతో పింఛన్లు

ఆర్థికసాయం అందజేస్తున్న రమాకుమారి

ప్రజాశక్తి -ములగాడ: పలు సాంకేతిక కారణాలతో పింఛన్లకు నోచుకోని అర్హులైన వారికి వైసిపి పశ్చిమ సమన్వయకర్త ఆడారి ఆనందకుమార్ తన సొంతనిధులతో ఇస్తున్న ఆర్థికసాయాన్ని బుధవారం ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి అందజేశారు. 61వ వార్డులో ఆరుగురికి, 62వ వార్డులో 18మందికి, 63వ వార్డులో ఐదుగురికి, 40వార్డులో ఇద్దరికి పింఛను సాయంఅ ందజేశారు. ఈసందర్భంగా రమాకుమారి మాట్లాడుతూ, వీరందరి దరఖాస్తులను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లారని, ప్రభుత్వపరంగా రెగ్యులర్ పింఛను మంజూరయ్యే వరకు, ప్రతినెలా ఆనందకుమార్ ఆర్థికసాయాన్ని అందజేస్తా రని స్పష్టం చేశారు. లబ్ధిదారుల కష్ట సుఖాలను అడిగి తెలుసుకున్నారు.

రెండు కమ్యూనిటీ భవనాల ప్రారంభం

40వ వార్డులో కార్పొరేటర్ గుండపు నాగేశ్వరరావు ఆధ్వర్యంలో రూ.38.60లక్షలతో నిర్మించిన నూకాంబిక వెల్ఫేర్ అసోసియేషన్ కమ్యూనిటీ భవనం, రూ.16.50లక్షలతో నిర్మించిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కమ్యూనిటీ భవనాలను బుధవారం ఎలమంచిలి మున్సిపల్ చైర్‌పర్సన్ పిల్లా రమాకుమారి ప్రారంభించారు. 212మంది లబ్ధిదారులకు సెంటు భూమి ఇంటిస్థలం రిజిస్ట్రేషన్ పట్టాలను అందజేశారు.

20నుంచి అనంత పద్మనాభుని కల్యాణోత్సవం

వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న ఎంపిపి, జెడ్‌పిటిసి

ప్రజాశక్తి -పద్మనాభం: మండల కేంద్రంలోని అనంత పద్మనాభస్వామి తిరు కల్యాణోత్సవాలు ఈనెల 20నుంచి 26 వరకు నిర్వహించనున్నట్లు ఉత్సవ కమిటీ వెల్లడించింది. బుధవారం సంబంధిత వాల్ పోస్టర్లను కుంతీ మాధవస్వామి ఆలయ ప్రాంగణంలో ఎంపిపి కె.రాంబాబు, జెడ్‌పిటిసి సుంకర గిరిబాబు, ఉత్సవ కమిటీ ప్రతినిధులు ఆవిష్కరించారు. కల్యాణోత్సవాలను విజయవంతం చేయాలని కోరారు.

11న కాంగ్రెస్ బహిరంగ సభ

ప్రజాశక్తి - మధురవాడ: ఈ నెల 11న సోమవారం సాయంత్రం విశాఖ రైల్వే గ్రౌండ్‌లో నిర్వహించే కాంగ్రెస్ బహిరంగసభను విజయవంతం చేయాలని కాంగ్రెస్ నేత గారే వెంకటరమణ కోరారు. ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్.షర్మిలారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించే సభలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఎఐసిసి ప్రధాన కార్యదర్శిమాణిక్యంఠాకూర్, గిడుగు రుద్రరాజు, ఇతర ప్రముఖులు పాల్గొంటారన్నారు. విశాఖ స్టీల్‌ప్లాంట్ పరిరక్షణ, ప్రత్యేక హోదా సాధన, ఇతర ప్రధానాంశాలతో ఎపి ఎన్నికల మేనిఫెస్టోను వెల్లడిస్తారన్నారు.

జయహో బిసి డిక్లరేషన్‌పై హర్షం

మాట్లాడుతున్న ప్రసాదుల శ్రీనివాస్.

ప్రజాశక్తి- గాజువాక : టిడిపి, జనసేన అధినేతలు చంద్రబాబు, పవన్ కల్యాణ్ విడుదల చేసిన జయహో బిసి డిక్లరేషన్‌తో వైసిపిలో భయం పట్టుకుందని గాజువాక నియోజకవర్గ టిడిపి సమన్వయకర్త ప్రసాదుల శ్రీనివాస్ అన్నారు. బుధవారం పార్టీ కార్యాలయంలో పలువురు బిసి నేతలతో సమావేశంలో మాట్లాడుతూ, 50ఏళ్లకు పింఛను, సామాజిక పింఛన్ల సాయం రూ.4వేలకు పెంపు, రూ.పది లక్షల చంద్రన్నబీమా, పెళ్లికానుకగా రూ.లక్ష, స్వయంఉపాధికి రూ.పది వేల కోట్లు1.50లక్షలో బిసిల ఉప ప్రణాళిక, స్థానిక సంస్థల్లోనూ, నామినేటెడ్ పోస్టుల్లో బిసిలకు 34శాతం రిజర్వేషన్ వంటి వరాలపై హర్షం వెలిబుచ్చారు. కార్యక్రమంలో గాజువాక నియోజవర్గం బిసి సెల్ అధ్యక్షులు తమరి శివప్రసాద్. వియ్యపు కొండబాబు, పప్పు శంకరరావు, బొడ్డు వెంకటరమణ పాల్గొన్నారు.

దేశాభివృద్ధిలో ఎంఎస్ఎంఇల పాత్ర కీలకం

● స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్

మాట్లాడుతున్న ఉక్కు సిఎండి అతుల్‌భట్

ప్రజాశక్తి -గాజువాక : దేశాభివృద్ధిలో ఎంఎస్ఎంఇల పాత్ర ఎంతో కీలకమని స్టీల్‌ప్లాంట్ సిఎండి అతుల్‌భట్ అన్నారు. బుధవారం గాజువాక ఆటో నగర్‌లో ఎంఎస్ఎంఇ ఎక్స్‌పోను ఎపిసి చంద్రశేఖర్‌తో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భం గా మాట్లాడుతూ, స్టీల్ ఉత్పత్తిలో ముందున్న అమెరికా, చైనా, యూరప్ దేశాలు, అభివృద్ధిలోనూ అగ్రగామిగా ఉన్నాయన్నారు. భారత్‌లోనూ స్టీల్ అభివృద్ధి గణనీయంగా పెరిగిందని, రానున్న రోజుల్లో పరిశ్రమల యజమానులకు అన్ని విధాలా బాగుంటుందన్నారు. ప్రపంచ మార్కెట్‌తో మనము పోటీ పడాలన్నారు. యువ పారిశ్రామికవేత్తలు ఎంఎస్ఎంఇని ఆశ్రయించి, ప్రభుత్వాలు అందిస్తున్న ప్రోత్సాహకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఐలా చైర్మన్ సత్యనారాయణ రెడ్డి, సెక్రటరీ చీకటి సత్యనారాయణ, వాసవ అధ్యక్షులు పాండురంగ ప్రసాద్, గాజువాక ఆటోనగర్ పరిశ్రమల యజమానులు పాల్గొన్నారు.

గ్రీన్‌బెల్ట్, పార్కుల అభివృద్ధిపై పరిశీలన

పరిశీలిస్తున్న డిప్యూటీ మేయర్, అదనపు కమిషనర్

ప్రజాశక్తి- వేపగుంట : 52వ వార్డు పరిసర ప్రాంతాల్లో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్‌తో కలిసి జివిఎంసి అదనపు కమిషనర్ కెఎస్.విశ్వనాధన్ బుధవారం ఆకస్మిక పర్యటన చేశారు.. ఈ సందర్భంగా వార్డులో గ్రీన్‌బెల్ట్ అభివృద్ధి, వార్డులోని పార్కుల్లో మౌలిక సౌకర్యాల కల్పనపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. పార్కుల్లో వాకింగ్ ట్రాక్, మోడల్ లైటింగ్, సుందరీకరణ పనులు, ఇతర సమస్యలపై అదనపు కమిషనర్‌కు డిప్యూటీ మేయర్ శ్రీధర్ వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో డిఇఇ ఏడుకొండలు, వార్డు సచివాలయ సెక్రటరీలు, వైసిపి నేతలు పాల్గొన్నారు.

ప్లాస్టిక్ సర్జరీ వైద్య శిబిరానికి విశేష స్పందన

వైద్య శిబిరాన్ని పరిశీలిస్తున్న కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి - ఆరిలోవ : విమ్స్‌లో బుధవారం నిర్వహించిన ప్లాస్టిక్ సర్జరీ మెగా వైద్యశిబిరానికి విశేష స్పందన లభించింది. వైద్యశిబిరాన్ని ప్రారంభించిన విమ్స్ డైరెక్టర్ డాక్టర్ కె రాంబాబు మాట్లాడుతూ విమ్స్‌లో నూతనంగా ప్రారంభించిన ప్లాస్టిక్ సర్జరీ విభాగంపై ప్రజలకు అవగాహన, సేవలను చేరువచేసే లక్ష్యంతో ఈ వైద్యశిబిరాన్ని నిర్వహించామన్నారు. ఈసందర్భంగా గ్రహణం మొర్రి, పురుషుల్లో రొమ్ము గ్రంథి సమస్యలు, కాలిన గాయాలకు 45 మందికి ఉచితంగా వైద్యపరీక్షలతోపాటు వీరిలో 35మందికి ఖరీదైన కలర్ డాప్లర్‌స్కాన్, 21మందికి రక్తపరక్షలు ఉచితంగా చేశామన్నారు. వైద్య శిబిరాన్ని కలెక్టర్ మల్లికార్జున్ పరిశీలించారు.

విఎంఆర్‌డిఎ ఛైర్మన్‌కు కలెక్టర్ అభినందన

చంద్రమౌళిని అభినందిస్తున్న కలెక్టర్

ప్రజాశక్తి- మాధవధార : విఎంఆర్‌డిఎ ఛైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన సనపల చంద్రమౌళిని జిల్లా కలెక్టర్, విఎంఆర్‌డిఎ మెట్రోపాలిటన్ కమిషనర్ మల్లికార్జున కలిసి పుష్పగుచ్ఛం అందించి అభినందించారు. ఈ సందర్భంగా చంద్రమౌళి మాట్లాడుతూ విశాఖ నగరాన్ని మరింత అభివద్ధి పథంలో నడిపించాలని కోరారు.

మాట్లాడుతున్న పాపారావు

కమిటీల సిఫార్సులు అమలు చేయాలి

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:రెల్లి కులస్థులకు ఎస్సీలో అన్నింటా అన్యాయం జరుగుతుందని, సమన్యాయం జరగాలంటే రామచంద్ర కమిటీ, ఉషా మెహర కమిటీ సిఫార్సులను అమలు చేయాలని రెల్లి హక్కుల రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు యర్రంశెట్టి పాపారావు డిమాండ్ చేశారు. బుధవారం నర్సీపట్నం మండలం చెట్టుపల్లి గ్రామంలో జరిగిన నియోజకవర్గ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎస్సీ సామాజిక వర్గంలో అన్ని రంగాలలో వెనుకబడిన రెల్లిలను కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు గుర్తించడం లేదన్నారు. ఈ రెండు కమిషన్లు రెల్లిలు అభివృద్ధి చెందలేదని సిఫార్సుల్లో చెప్పినప్పటికీ ప్రభుత్వాలు స్పందించలేదన్నారు. అంతా ఐక్య ఉద్యమాలకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొర్ర శ్రీను, నాయకులు రిష్ కుమార్, బెన్నిసులు, సూరిబాబు, వడ్డాది దేవుడు, బంగారి రాజుబాబు, నరసింహమూర్తి, శివ, వై.స్వామి తదితరులు పాల్గొన్నారు.

భీమునిపట్నం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి భీమునిపట్నం కోర్టు భీమునిపట్నం
E.P.No.53/2023 in O.S. 174/2021

Between:
Dasari Sridhar . . . డిక్రీహోల్డర్/వాది
And:
Smt. Patnal Padmavathi
. . . జడ్జిమెంటు డెటార్

వేలం ప్రకటన

పై నెంబరు దావాలో అమలు పిటిషన్ అమలు మొత్తం సొమ్ము రూ.6,46,081.00లు (ఆరు లక్షల నలభైఆరువేల ఎనిబది ఒక్క రూపాయి మాత్రమే) ఇందలి JDR నుండి రాబట్టుటకు, JDRకు సంపూర్ణ హక్కు అనుభవములోయున్న క్రింది షెడ్యూలు దాఖలా ఆస్తిని శ్రీకోర్టు వారు **తే: 01-04-2024న ఉదయం గం. 10-30** ని॥లకు వేలం వేయుటకు నిర్ణయించినారు. కావున సదరు వేలంలో పాల్గొనదలచిన వారు పైన వివరించిన తేది, సమయంలో పై శ్రీ కోర్టు వారి ఎదుట హాజరై సదరు కోర్టు వారు వేసిన నిబంధనలు ప్రకారము వేలంలో పాల్గొనగలరు.

వేలం ఆస్తి షెడ్యూలు

విశాఖపట్నం జిల్లా, భీమునిపట్నం సబురి, తాలూకా గ్రేటర్ విశాఖ నగర పాలక సంస్థ ఏరియాలో చేరిన భీమునిపట్నం గ్రామము తాలుకా, సర్వేనెం. 1095, బ్లాకు నెం.13, వార్డు నెం. 22, యూత్‌వీధితో గల 376 చ॥గ॥లు లేక 314.384 చ॥మీ॥లు స్థలయు అందలి డో.నెం. 14-13-36రు, అసెస్‌మెంటు నెం. 1089001136రు, కరెంటు మీటరు నెం. 00396రు కలిగిన మొత్తం ఆస్తిలో పడమర బాగం 242.68 చ॥గ॥లు లేక 202.900 చ॥మీ॥లు స్థలం అందరి 200 చ॥అ॥లు రేకుల యింటికిహద్దులు
తూర్పు: డిఫెండెంటు డాబా యిల్లు
దక్షిణం : రోడ్డు
పడమర : రోడ్డు
ఉత్తరం : యితరుల తాలూకు స్థలం
DHR విలువ : రూ. 20,00,000/-
కోర్టు అమీను విలువ : రూ. 50,00,000/-
JDR విలువ : యివ్వలేదు.

తట్టికోట శ్రీనివాసరావు
న్యాయవాది, భీమునిపట్నం.
సెల్: 98661 43440, 89856 47440

IN THE HONORABLE COURT OF THE JUNIOR CIVIL JUDGE COURT AT KOTABOMMALI.
O.S.15/2019

Between:
Burada Vishwa Guru, S/o. late Kameswara Sharma, Hindu, aged 50 years, Purohith, residing at D:No: 1-5, Kaspa Nowpada Village, Santhabommali Mandal, Sirkakulam District. ---Plaintiff.
And:
01. Lopinti Krishna Rao, S/o late Ramurthy,(Died)
02. Lopinti Rajasekhara Reddy, S/o. late Krishna Rao, Hindu, aged about 49 years; business, residing at L.I.G-8, APHB Colony, Visakhapatnam - 530022.
03. Lopinti Chandra Mohan Reddy, S/o. late Krishna Rao Hindu, aged about 45 years, business, residing at L.I.G-8, APHB Colony, Visakhapatnam - 530022.
04). Lopinti Puspa Latha, D/o. Late Krishna Rao, Hindu, aged about 35 years, House wife, residing at L.I.G-8, APHB Colony, Visakhapatnam - 530022... --Defendants

NOTICE

Please take notice that the above matter stands posted on **28-3-2024** for your appearance before the court, therefore you are hereby directed to appear before the Honourable court on **28-3-2024 at 10.30 A.M.** either in person or through an Advocate, failing which the matter will be decided in your absence.

// By Order of the Court //
M.V.KAMESWARARAO
ADVOCATE, SRIKAKULAM,
CELL: 9441568879.

కల్యాణపులోవ ఉత్సవాలకు పటిష్ట భద్రత

జిల్లా ఎస్‌పి మురళీకృష్ణ

పరిశీలిస్తున్న ఎస్‌పి

ప్రజాశక్తి-కొత్తకోట:మహాశివరాత్రి సందర్భంగా కల్యాణపు లోవలో ఈనెల 8వ తేదీ నుంచి 10 వరకూ నిర్వహించే కల్యాణ పోతురాజు బాబు జాతరకు తరలివచ్చే భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది కలగకుండా ట్రాఫిక్ నియంత్రణ, భద్రతా చర్యలపై ప్రత్యేక దృష్టి సారించాలని జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశించారు. బుధవారం కల్యాణపులోవ జాతర ప్రదేశాన్ని ఆయన సందర్శించారు. పోతురాజుబాబు (శివాలయం) ఆలయం, పెద్దింటమ్మ గుడి, పుణ్య స్నానాలు ఆచరించే జలాశయం వద్ద స్నాపు ఘాట్‌లను పరిశీలించారు. జాతర సందర్భంగా జరుగుతున్న ఏర్పాట్లను పరిశీలించారు. జాతరకు భక్తులు ఏ స్థాయిలో వస్తారు, ఎక్కడి నుంచి ఎక్కడి వరకు ట్రాఫిక్ ఉంటుంది. భక్తుల కోసం సహాయక చర్యలు తదితర వివరాలను కొత్తకోట సీఐ అప్పలనాయుడు, ఎస్సైలక్ష్మణరావు, ట్రస్ట్ బోర్డు సభ్యులు, దేవాదాయ ధర్మ దాయ అధికారులను అడిగి తెలుసుకున్నారు. జిల్లా వ్యాప్తంగా వేలాదిగా భక్తులు తరలిరానున్న సందర్భం గా దొండపూడి ఠాణా నుంచి కల్యాణపులోవ వరకు ట్రాఫిక్ క్రమబద్ధీకరణ, ఆలయ ప్రదేశాలు చేపట్టే భద్రతా పరమైన చర్యలను కొత్తకోట ఎస్.ఐ లక్ష్మణరావు వివరించారు. ట్రాఫిక్ కు ఇబ్బంది లేకుండా చూడాలని, స్టాపర్లు ఏర్పాటు చేయాలని, జలాశయం లో స్నానాలు చేసే దగ్గర ప్రమాదాలకు ఆస్కారం లేకుండా గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని ఎస్పి సూచించారు. హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని, జలాశయంలో నీరు ఎక్కువగా ఉన్నందున స్నానాలకు దిగేటప్పుడు జాగ్రత్తలు పాటించేలా చూడాలని, బారికేడ్లు బారికేడ్లు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు. ఆయన వెంట సీఐ లక్ష్మణమూర్తి,ఎంపీపీ పైల రాజు, సర్పంచ్ గంగరాజు, కో ఆప్షన్ మెంబెర్ రమణబాబు, సర్పంచ్‌లు రొంగలి రామకృష్ణ, గణేష్ ఉన్నారు.

రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీల్లో కాంస్య పతకాలు

ప్రశంసాపత్రాలు ఇస్తున్న సెక్రటరీలు

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్:గోపాలపట్నంలో ఈ నెల 1 నుండి 3వ తేదీ వరకు జరిగిన రాష్ట్ర స్థాయి 3వ సబ్ జూనియర్ బాక్సింగ్ టోర్నమెంట్‌లో నర్సీపట్నంకు చెందిన ఇద్దరు క్రీడాకారులు కాంస్య పతకాలు సాధించారు. బాలికల విభాగంలో కె.శరణ్య(45 కేజీల), కె.హర్షిత(64 కేజీల విభాగంలో ఈ పతకాలు సాధించారు. వీరిని నింజాస్ అకాడెమీ చైర్మన్ వెలగా నారాయణరావు, సీనియర్ కోచ్ యర్రా శేఖర్ బాక్సర్లను అభినందించారు. ద్రోణాచార్య అవార్డు గ్రహీత ఐ.వెంకటేశ్వరరావు, ఏపి బాక్సింగ్ సెక్రటరీ లక్ష్మణదేవ్, అనకాపల్లి జిల్లా సెక్రెటరీ శ్రీనివాసరావు మెడల్స్ అందజేశారు. ఈ క్రీడాకారులు మరిన్ని విజయాలు సాధించాలని కోచ్‌లు ఆకాంక్షించారు.

IN THE HON'BLE COURT OF THE VI ADDL. SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.P.233/2021 in O.S.81/2018

Between:
Gollakota Venkata Subba Rao ...D.Hr/Plaintiff
And
Gandham Satyanarayanamma & 2 others ...J.Drs/Defendants

NOTICE

To,
JDR-1:
Gandham Satyanarayanamma,
W/o. Nanda Gopal, Hindu,
aged about 64 years,
R/at. D.No.8-3-10/4,
Peda Waltair, Visakhapatnam.

Please take notice that the above named D.Hr/plaintiff has instituted the above E.P.233/2021, under Order 21 rule 34 of CPC against you and the same is stands posted to **18-03-2024** for your appearance either in person or through a pleader on the above said date at **10:30 A.M.** to answer all material questions failing which the matter will be heard and determined in your absence exparte as per law.

(By Order of the Hon'ble Court)
Surampudi Srinivasa Rao,
S. Ravi Varma,
Advocates
Visakhapatnam

IN THE HON'BLE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE AT: VISAKHAPATNAM
E.A.21/2023 in E.P.163/2015 in O.S.699/2014

Between:
Patuvardhanam Srinivasa Rao (died) & 3 others ...Petitioners/D.Hrs
And:
Smt. Bonda Naga Kameswari ...Respondent/J.Dr

NOTICE

To,
Respondent / J.Dr:
Smt. Bonda Naga Kameswari,
W/o. Late Venkateswara Rao,
R/at D.No.55-16-12,
LIG-86, Kummari Street,
APHB Colony, Visakhapatnam.

Please take notice that the above E.A.21/2023 in E.P.163/2015 in O.S.699/2014 filed by petitioners against you and the matter stands posted to **25-03-2024** for your notice and appearance. So you are hereby informed to appear before the Hon'ble Principal Senior Civil Judge Court, at Visakhapatnam on **25-03-2024 at 10:30A.M** in person or through an Advocate otherwise an ex-parte order will be passed against you and the matter will be decided basing on the records submitted to the Court.

(By Order of the Hon'ble Court)
BEVARA SATYANARAYANA
KARRI (K) DEEPTHI SREE
Advocates,Visakhapatnam.

IN THE HONORABLE COURT OF THE VIITH ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
I.A. 932/2023 IN O.S. 404/2023

Between:
Smt Shaik Bhanu Sultana . . . Petitioner/ Plaintiff
And:
Gurivindapalli Paramjyothi & 4 others . . . Respondents/Defendants

RESPONDENTS 2 and 5:
1. Gurivindapalli Ester,
S/o late G. Sundararao, Christian,
aged about 45 years, residing at
Dr. No. 58-17-55, Ambedkar Nagar,
Sanjeevayya Colony, NAD Post,
Visakhapatnam-530009.
2. Harsha, S/o Grace Krupavathi,
father's name not known to the
plaintiff, Christian,
aged about 25 years, residing at
Dr. No. 58-17-55, Ambedkar Nagar,
Sanjeevayya Colony, NAD Post,
Visakhapatnam-530009.

I.A. NOTICE

Take Notice that the application filed by the above petitioner against you and the same is posted for hearing at **10.30 A.M. on 21-03-2024** before the above said Court and if you want to contest the matter you may do so either in person or by a duly instructed pleader and if you fail to show cause the matter will be decided in your absence and expert.

SHAIK. ANARKALI,
Advocate,
Visakhapatnam.
Cell : 9010810570.

IN THE HONORABLE COURT OF THE VIITH ADDITIONAL SENIOR CIVIL JUDGE AT VISAKHAPATNAM
O.S. 404/2023

Between:
Smt Shaik Bhanu Sultana . . . Plaintiff
And:
Gurivindapalli Paramjyothi and 4 others . . . Defendants

DEFENDANTS 2 and 5:
1. Gurivindapalli Ester,
S/o late G. Sundararao, Christian, aged about 45 years, residing at
Dr. No. 58-17-55, Ambedkar Nagar,
Sanjeevayya Colony, NAD Post,
Visakhapatnam-530009.
2. Harsha, S/o Grace Krupavathi,
father's name not known to the plaintiff,
Christian, aged about 25 years, residing at Dr. No. 58-17-55, Ambedkar Nagar,
Sanjeevayya Colony, NAD Post,
Visakhapatnam-530009.

SUIT SUMMON

Whereas the above-named plaintiff has instituted a suit against you for the suit claim. You are hereby summoned to appear in the Court in person or by a pleader duly instructed and able to answer all material questions relating to the suit or who shall be accompanied by a person able to answer all such questions on **21-03-2024 at 10-30 a.m.** in the forenoon to answer the claim and at the day fixed for your appearance is appointed for the final disposal of the suit you must be prepared to produce on that day all the Witnesses upon whose evidence and all the documents upon which you intend to rely in support your defence.

Take notice that in default of your appearance on that day and hour before mentioned the suit will be heard and determined as per law in your absence.

SHAIK. ANARKALI,
Advocate, Visakhapatnam.
Cell : 9010810570.

విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్ ను ప్రారంభిస్తున్న బాబూరావు

ప్రజల ముంగిటకు సేవలు

ప్రజాశక్తి -నక్కపల్లి:ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పాలనలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి ప్రజలు ముంగిటకు అనేక సంక్షేమ పథకాలు, సేవలు అందించడం జరిగుతుందని రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యే గొల్ల బాబురావు, ఎంపీ సత్యవతి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు తెలిపారు. మండలంలోని బుధవారం డి ఎల్ పురం, గునుపూడి, చిన దొడ్డిగల్లు, ఉద్దండపురం గ్రామాల్లో రైతు భరోసా కేంద్రాలు, విలేజ్ హెల్త్ క్లినిక్ సెంటర్లు, సచివాలయంలను ప్రారంభించారు. వీటిని ఏర్పాటు చేయడంతో ప్రజల ముంగిటకు సేవలు అందుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, ఎంపీపీ రత్నం, జడ్పిటిసి కాసులమ్మ, వైసిపి మండల శాఖ అధ్యక్షులు శీరం నరసింహమూర్తి, సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు, పార్టీ నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

ఉప తహాశీల్దార్‌గా అన్నాజీరావు



ప్రజాశక్తి-కోటవురట్ల:ఎన్నికల బదిలీల్లో భాగంగా మండల ఉపతహసిల్దార్ అన్నాజీరావు బుధవారం బాధ్యతలు తీసుకున్నారు. ఆయన నర్సీపట్నం నుంచి బదిలీపై ఇక్కడికి వచ్చారు. ఇక్కడ పనిచేసిన సోమశేఖర్ బదిలీపై రోలుగుంట వెళ్లారు. ఈ సందర్భంగా అన్నాజీరావు మాట్లాడుతూ, రానున్న సార్వత్రిక పోలింగ్ బూత్‌ల వద్ద ఎటువంటి సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకోవడంతో పాటు భూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఈ సందర్భంగా ఆయనకు కార్యాలయ సిబ్బంది, గ్రామరెవెన్యూ అధికారులు శుభాకాంక్షలు తెలిపారు.

సచివాలయ సిబ్బందికి మెమోలు

రికార్డులు చూస్తున్న ఎంపిడిఓ

ప్రజాశక్తి-మాకవరపాలెం:మాకవరపాలెం మండలంలో విధులకు డుమ్మా కొట్టిన సచివాలయ సిబ్బందికి ఎంపిడిఓ చంద్రరావు మెమోలు జారీ చేశారు. మండలంలోని తామరం, మాకవరపాలెం గ్రామ సచివాలయాలను బుధవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా హాజరు రిజిస్టర్ పరిశీలించి కొందరు సిబ్బంది విధులకు గైర్హాజరు అయినట్లు గుర్తించారు. విధుల్లో నిర్లక్ష్యంగా ఉంటే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బస్‌షెల్టర్ కూల్చివేత

పరిశీలిస్తున్న ఎస్ఐ

ప్రజాశక్తి-గొలుగొండ:స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంకు వెళ్లే రోడ్డులో ఉన్న బస్ షెల్టర్‌ను మంగళవారం అర్ధరాత్రి గుర్తు తెలియని వ్యక్తులు కూల్చి వేశారు. దీంతో గ్రామస్థులు ఒక్కసారిగా ఉలిక్కిపడ్డారు. ఈ విషయమై ఫిర్యాదు అందటంతో ఎస్సై కృష్ణారావు బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా స్థానికులను వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ విషయమై విచారణ చేస్తున్నామని ఎస్సై తెలిపారు. ఎస్సైతో పాటు ఎంపిడిఓ రత్నకుమారి, సర్పంచ్ బుజ్జి పాల్గొన్నారు.

స్త్రీల ఆర్థిక ప్రగతి దేశానికి చోదక శక్తి

ప్రజాశక్తి - విశాఖ కలెక్టరేట్ : సమాజంలో స్త్రీలు ఆర్థికంగా ప్రగతి సాధిస్తే వారి శక్తి దేశానికి చోదక శక్తిగా నిలుస్తుందని చైతన్య స్రవంతి సంస్థ అధ్యక్షులు పీరీన్ రెహ్మాన్ అన్నారు. వన్‌టౌన్ మత్స్యకార భవనంలో వేదాంత సంస్థ, గాయత్రి విద్యాపరిషత్ సంయుక్తంగా మహిళలకు నిర్వహిస్తున్న ప్రత్యేక నైపుణ్య శిక్షణ తరగతులను బుధవారం ఆమె ప్రారంభించారు. వేదాంత సంస్థ సామాజిక బాధ్యతగా మహిళలకు పాట్ పెయింటింగ్, మెహందీ, బేగింగ్, తయారీ వంటి స్వయం ఉపాధి కల్పించే అంశాలలో తర్ఫీదును అందిస్తోందని అన్నారు. ఈ సందర్భంగా షిరీన్ రెహ్మాన్ మాట్లాడుతూ, ప్రతి మహిళ తన ఖాళీ సమయాన్ని సద్వినియోగం చేసుకుంటూ వృత్తి నైపుణ్యాలను అభివృద్ధిపర్చుకోవాలని సూచించారు. వేదాంత సంస్థ సిఎస్ఆర్ అధికారి శ్రీలక్ష్మి మాట్లాడుతూ, సమాజ అభ్యున్నతికి తమ సంస్థ నిరంతరం పనిచేస్తున్నామన్నారు. కార్యక్రమంలో భాగంగా వికలాంగురాలు జి.సుమతి స్వశక్తికి ఏదోఒకటుకు ఉపయుక్తంగా జెరాక్స్ యంత్రాన్ని బహూకరించారు. కార్యక్రమంలో కనకమహాలక్ష్మి దేవస్థానం ట్రస్ట్‌బోర్డ్ అధ్యక్షులు కొల్లి సింహాచలం, గాయత్రి విద్యా పరిషత్ ప్రిన్సిపల్ ఆచార్య ఎస్.రజని ఐఐపిసి సంచాలకులు డాక్టర్ పి.వెంకటకృష్ణ పాల్గొన్నారు.

ఎర్రిమాంబ ఆలయ చైర్మన్‌గా లండా రమణ

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జ్ఞానాపురంలో ఉన్న ఎర్రిమాంబ ఆలయ ట్రస్ట్ బోర్డు బుధవారం ప్రమాణ స్వీకారం చేసింది. ట్రస్ట్ బోర్డు చైర్మన్‌గా లండా రమణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్‌కుమార్ హాజరై మాట్లాడుతూ, ఎర్రిమాంబ అమ్మవారు ఎంతో ప్రసిద్ధి చెందినదన్నారు. ఈ కార్యక్రమంలో ఎండోమెంట్ అసిస్టెంట్ కమిషనర్ కె.శిరీష, కార్య నిర్వహణాధికారి సురేష్, కార్పొరేటర్లు తోట పద్మావతి, కోడిగుడ్ల పూర్ణిమ, ట్రస్ట్ బోర్డు డైరెక్టర్లు చుక్క శ్యాంసుందర్‌రెడ్డి, కోళ్ల దేవి, ఎలమంచిలి లక్ష్మి, కర్రి దానయ్య, కుంచపు ఆదినారాయణ, వాసుపల్లి నారాయణరావు, కణితి గౌరి, కె.తేజారత్నం పాల్గొన్నారు.

రూ.95 వేలు ఆర్థిక సాయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : దక్షిణ నియోజకవర్గంలో వివిధ ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న 15 మందికి రూ.95 వేల ఆర్థిక సాయాన్ని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ బుధవారం వారి వారి గృహాలకు వెళ్లి స్వయంగా అందజేశారు.

8న మాంసం దుకాణాలకు సెలవు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 8వ తేదీన జివిఎంసి పరిధిలో అన్ని మాంసం దుకాణాలకు సెలవు ప్రకటించినట్లు కమిషనర్ సిఎం సాయికాంత్‌వర్మ తెలిపారు. మాంసం, చికెన్, చేపల దుకాణదారులు శుక్రవారం దుకాణాలు తెరవరాదని పేర్కొన్నారు. అతిక్రమిస్తే దుకాణాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు.

భూగర్భ మురుగు నీటి పైపులకు శంకుస్థాపన

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : జివిఎంసి 15వ వార్డు పరిధిలోని జెఆర్.నగర్, వెంకోజీపాలెం, ఉమానగర్, దుర్గానగర్ తదితర ప్రాంతాలలో భూగర్భ మురుగునీటి పైపులైను మార్పులకు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణతో కలిసి మేయర్ గొలగాని హరి వెంకట కుమారి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, విశాఖ నగరాన్ని ఎంతో అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ అప్పారి శ్రీవిద్య, వైసిపి నాయకులు గిరి తదితరులు పాల్గొన్నారు.

జెటిఒ ఎల్ఐసిఇ పరీక్ష రద్దు అన్యాయం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : పంజాబ్ సర్కిల్‌లోని మూడు జెటిఒ ఎల్ఐసిఇ పరీక్షలు రద్దు చేయడంపై బిఎస్ఎన్ఎల్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యాన డాబాగార్డెన్స్ బిఎస్ఎన్ఎల్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ, 2015-16, 2016-17, 2017-18 సంవత్సరాలకు సంబంధించిన ఖాళీలకు పంజాబ్ సర్కిల్‌లో నిర్వహించిన 3 జెటిఒ ఎల్ఐసిఇ పరీక్షలు రద్దు చేయడం అన్యాయమన్నారు. రద్దును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

తూర్పులో టిడిపి ప్రచారం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : విశాఖ తూర్పు నియోజకవర్గ పరిధి ఎంవిపి కాలనీలో రాష్ట్ర టిడిపి కార్య నిర్వాహక కార్యదర్శి పట్టాభిరామ్ బుధవారం ప్రచారం నిర్వహించారు. విశాఖ తూర్పు నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వెలగపూడి రామకృష్ణబాబును గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నెక్కంటి సత్తిబాబు, పీసీబీ రావు, పూసపాటి రాజు, బైరెడ్డి పోతన్న, నరేంద్ర, వాసు తదితరులు పాల్గొన్నారు.

రైతుల ఖాతాల్లో పెట్టుబడి రాయితీ

విశాఖలో రూ.37.13 లక్షలు, అనకాపల్లిలో రూ.11.30 కోట్లు, అల్లూరిలో రూ.1.53 కోట్లు జమ


రైతులకు నమూనా చెక్కును అందిస్తున్న విశాఖ జిల్లా కలెక్టర్ మల్లికార్జున

ప్రజాశక్తి- యంత్రాంగం

గతేడాది డిసెంబర్ నెలలో సంభవించిన మిచౌంగ్ తుపాను వల్ల నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో బుధవారం జమచేశారు. ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి బుధవారం బటన్ నొక్కి ఖాతాల్లో జమచేయగా, జిల్లాల స్థాయిలో కలెక్టర్లు చెక్కుల నమూనాలను అందించారు.

విశాఖ కలెక్టరేట్ : విశాఖ జిల్లాలో కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యాన కార్యక్రమాన్ని ఏర్పాటుచేశారు. కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున, డిసిసిబి చైర్మన్ కోలా గురువులు, జిల్లా వ్యవసాయాధికారి కె.అప్పలస్వామి కలిసి రైతులకు ఇన్‌పుట్ సబ్సిడీ నమూనా చెక్కును అందజేశారు. విశాఖ జిల్లాలోని 4 మండలాల్లో గల 218.43 హెక్టార్లలో 826 మంది రైతులకు నష్టం వాటిల్లిందని కలెక్టర్ తెలిపారు. వారందరికీ రూ.37.13 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీని రైతుల ఖాతాల్లో జమ చేసినట్లు చెప్పారు. విపత్తు కారణంగా 33 శాతం కంటే ఎక్కువ పంట నష్టపోయిన రైతులకు ఇన్ పుట్ సబ్సిడీని ప్రభుత్వం విడుదల చేస్తున్నట్లు తెలిపారు.

అనకాపల్లి : అనకాపల్లి జిల్లాలో మిచౌంగ్ తుపాను కారణంగా పంట నష్టపోయిన 28,247 మంది రైతులకు రూ.11కోట్ల 29 లక్షల 89వేలు ఇన్‌పుట్ సబ్సిడీగా అందజేసినట్లు ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ తెలిపారు. అనకాపల్లి కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ధర్మశ్రీ, డిఆర్‌ఒ బి.దయానిధి, జిల్లా వ్యవసాయ సలహా సంఘం చైర్మన్ చిక్కాల రామారావు కలిసి రైతులకు చెక్కును అందజేశారు. వ్యవసాయ శాఖ ద్వారా 6589.07 హెక్టార్ల విస్తీర్ణంలో వరి, చెరకు పంట నష్టపోయిన 27,956 మంది రైతులకు రూ.11 కోట్ల 20 లక్షల 14వేలు, ఉద్యానవన శాఖ ద్వారా 52.5 హెక్టార్లలో కూరగాయలు, అరటి, తమలపాకు, బొప్పాయి పంట నష్టానికి 291 మంది రైతులకు రూ.9 లక్షల 74 వేలు జమ చేస్తున్నట్లు ధర్మశ్రీ వివరించారు.

పాడేరు: అల్లూరి సీతారామరాజు జిల్లాలో పంట నష్టపోయిన 2,868 మంది రైతులకు రూ.1,52,73,797 ఇన్‌పుట్ సబ్సిడీ నమూనా చెక్కును కలెక్టర్ ఎం.విజయసునీత, వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో మిచౌంగ్ తుఫాన్ వల్ల సుమారు 1093 హెక్టార్లలో వివిధ రకాల పంటలు నష్టపోయాయని గుర్తించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు సరస్వతి, జిల్లా వ్యవసాయ, ఉద్యాన శాఖ అధికారులు ఎస్‌బిఎస్ నంద్, పి.రమేష్ కుమార్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జగన్ పాలనలో అశాంతి నగరంగా విశాఖ : పల్లా

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : జగన్ పాలనలో విశాఖ అశాంతి నగరంగా మారిపోయిందని టిడిపి విశాఖ పార్లమెంట్ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు ఆరోపించారు. జిల్లా టిడిపి కార్యాలయంలో బుధవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ, రూ.లక్ష కోట్లు పెట్టి విశాఖను అభివృద్ధి చేస్తామని సిఎం జగన్ కల్లబొల్లి మాటలు చెప్తున్నారన్నారు. రానున్న ఎన్నికలలో తానే మళ్లీ ముఖ్యమంత్రి అవుతానని, విశాఖలో ప్రమాణస్వీకారం చేస్తానని జగన్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. కడప సంస్కృతిని విశాఖకు జగన్ తెచ్చారని ప్రజలు భయాందోళన చెందుతున్నారన్నారు. విశాఖలో తీరప్రాంతం మొత్తాన్ని వైసిపి నాయకులు కబ్జా చేసేశారని ఆరోపించారు. మైదాన ప్రాంతాన్ని కూడా వైసిపి నాయకులు దోచుకోవడానికి సిద్ధమవుతున్నారని తెలిపారు. విశాఖ నుంచి పరిపాలన చేస్తామని ఇప్పటికే అనేక తేదీలను మార్చారని ఎద్దేవా చేశారు. కేవలం ఓట్లు కోసమే విశాఖను అభివృద్ధి చేస్తామంటున్నారని విమర్శించారు. జగన్ మాయమాటలు చెప్పి ఉత్తరాంధ్ర ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు. ఉత్తరాంధ్ర సృజల స్రవంతి ఎంతవరకు వచ్చిందో జగన్ చెప్పాలని డిమాండ్ చేశారు. విశాఖలో ఎన్ని ప్రభుత్వ ఆస్తులను తాకట్టు పెట్టి ఎంత అప్పులు తెచ్చారో జగన్ చెప్పాలన్నారు. ఐటి కంపెనీలను తరిమేసి, విశాఖను ఒకవైపు దోచేసి చేస్తూ మరో వైపు అభివృద్ధి చేస్తామంటే ప్రజలు నమ్మరన్నారు.

జివిఎంసి అభివృద్ధి పనులకు స్థాయీ సంఘం ఆమోదం

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : నగరంలో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందని సంఘం చైర్‌పర్సన్ గొలగాని హరి వెంకట కుమారి తెలిపారు. జివిఎంసి ప్రధాన కార్యాలయంలో బుధవారం స్థాయి సంఘం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థాయి సంఘం చైర్‌పర్సన్ మాట్లాడుతూ స్థాయి సంఘంలో 68 అజెండాలతోపాటు 28 టేబుల్ అజెండాలు కలిపి మొత్తం 96 అంశాలు పొందుపరిచారని, వీటిపై సభ్యులు చర్చించి ఆమోదించారని తెలిపారు. రెవెన్యూ విభాగానికి చెందిన లీజులు పొడిగింపు, గుత్తలు, ఆశీల వసూలుకు సంబంధించి, ప్రజా ఆరోగ్య విభాగానికి సంబంధించి పలు వార్డులలో తాత్కాలిక పద్ధతిపై అదనపు పారిశుధ్య కార్మికుల ఏర్పాటు, జెసిబీలతో వ్యర్థాల తొలగింపు, వెటర్నరీ విభాగానికి మందులు కొనుగోలు, దోమలు ప్రెయింగ్ సిబ్బంది కోసం సుమారు రూ. 1.47 కోట్లు, ఇంజినీరింగ్ విభాగానికి సంబంధించి సుమారు రూ.20.95 కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టేందుకు స్థాయి సంఘం ఆమోదం తెలిపిందన్నారు.

ఆత్మహత్యాయత్నాన్ని అడ్డుకున్న లైఫ్ గార్డులు

ప్రజాశక్తి -ఎంవిపి కాలనీ : నోవాటెల్ సమీప సముద్ర ప్రాంతములో మహిళ ఆత్మహత్యాయత్నాన్ని జివిఎంసి లైఫ్‌గార్డులు బుధవారం అడ్డుకొని ప్రాణాలను కాపాడారని జివిఎంసి కమిషనర్ సిఎం.సాయికాంత్ వర్మ తెలిపారు. అంకెలపాలెం రామాలవారి వీధికి చెందిన ఎం.రామలక్ష్మి (27) కుటుంబ సమస్యల కారణంగా బుధవారం ఉదయం 11:45 గంటలకు తన కుమారుడితో కలిసి బీచ్‌లో ఆత్మహత్యకు ప్రయత్నించగా జివిఎంసి లైఫ్‌గార్డులు టి.పోలిరాజు, ఎం.ధనరాజు అడ్డుకున్నారని వివరించారు. ఆమెకు కౌన్సెలింగ్ చేసి సంబంధిత పోలీసులకు అప్పగించారని తెలిపారు.

నేరాలు ఘోరాలు

రైవాడ జలాశయంలో పడి వ్యక్తి మృతి

ప్రజాశక్తి-దేవరాపల్లి : రైవాడ జలాశయంలో ప్రమాదవశాత్తు జారి పడి దేవరాపల్లికి చెందిన వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం... దేవరాపల్లికి చెందిన దీవి సత్తిబాబు (45) కాలకృత్యాలు తీర్చుకునేందుకు రైవాడ జలాశయంలోకి దిగి ప్రమాదశాత్తు కాలి జారి నీటిలో మునిగిపోయి మృతి చెందాడు. ఇది గమనించిన స్థానికులు సమాచారం అందించారు. మృతుడికి భార్య లక్ష్మీ, కుమార్తె నవ్య ఉన్నారు. సత్తిబాబు మృతదేహం వద్ద భార్య, కుమార్తె ఇతర కుటుంబ సభ్యులు చూసి గుండెలు పగిలేలా రోదించారు. మృతుడి భార్య పిర్యాదు మేరకు బుధవారం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ డి.నాగేంద్ర తెలిపారు. పోస్టుమార్టం అనంతరం మృతదేహాన్ని కుటుంబ సభ్యులకు అప్పగించామని ఎస్ఐ చెప్పారు.

ఆటో బోల్తా : పలువురికి గాయాలు

ప్రజాశక్తి- మారేడుమిల్లి : మండలంలో కుండాడ, జిఎం.వలస జంక్షన్ సమీపంలో బుధవారం ఆటో బోల్తా పడి, పలువురికి గాయాలయ్యాయి. మండలంలో కుండాడ పంచాయతీ పరిధి కుండాడ, మల్లిశాల గ్రామస్తులు మారేడుమిల్లి పనులు నిమిత్తం వస్తుండగా కుండాడ, జిఎం వలస జంక్షన్ సమీపంలో సిమెంట్ రోడ్డు దగ్గర ఆటో అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాదంలో మడకం రామన్న దొర, ముచ్చిక ఎర్రం దొర, కుండ్ల కృష్ణమోహన్, బచ్చల సామ్యూల్, ఆటోడ్రైవర్ కుండ్ల రత్నారెడ్డి తీవ్రంగా గాయపడ్డారు. వారిని అంబులెన్స్‌లో మారేడుమిల్లి పిహెచ్‌సికి తరలించి, ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం రంపచోడవరం ఏరియా ఆసుపత్రికి తరలించారు. మడి ప్రసాద్ దొర, మడకం శ్రీనివాస్ స్వల్ప గాయాలతో బయటపడ్డారు. ఈ సంఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

ప్రజాశక్తి-రాజవొమ్మంగి : మండలంలోని జడ్డంగి పోలీస్ స్టేషన్ సమీపంలో బుధవారం సాయంత్రం ఎదురెదురుగా రెండు బైకులు ఢీ కొట్టిన ప్రమాదంలో మండలంలోని దోనెలపాలెం గ్రామానికి చెందిన దోనే ప్రసాద్, మరో యువకుడు రాంబాబు తీవ్రంగా గాయపడ్డారు. క్షతగాత్రులను స్థానికులు జడ్డంగి పిహెచ్‌సికి తరలించగా ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం కాకినాడ ప్రభుత్వ సామాన్య ఆసుపత్రికి తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

లారీ ఢీకొని వ్యక్తి దుర్మరణం

ప్రజాశక్తి -విఆర్.పురం : మండలంలోని చింతరేవుపల్లి గ్రామ మలుపు వద్ద బైక్‌ను లారీ ఢీకొన్న ప్రమాదంలో చిన్నమట్టపల్లి గ్రామానికి చెందిన మోసం లక్ష్మయ్య (60) అక్కడికక్కడే మృతి చెందాడు. లక్ష్మయ్య తన మోటార్ సైకిల్‌పై వెళుతుండగా, ఆ మార్గంలో వేగంగా వస్తున్న లారీ బైక్ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మోసం లక్ష్మయ్య ఘటన స్థలంలోనే మృతి చెందాడు. పోలీస్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. లారీ సీతంపేట గ్రామానికి చెందిన వైసిపి నాయకుడిదిగా గుర్తించారు.

గుర్తు తెలియని యువకుడి మృతదేహం లభ్యం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగోవార్డు తిమ్మాపురం వైన్‌షాప్ ఎదురుగా బీచ్‌లో గుర్తు తెలియని19 ఏళ్ల యువకుని మృతదేహం బుధవారం లభ్యమైంది. ప్రమాదవశాత్తు సముద్రంలో పడి మృతి చెందాడా, లేక ఆత్మహత్యకు పాల్పడ్డాడా తెలియాల్సి ఉంది. స్థానిక పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టానికి భీమిలి ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

80కిలోల గంజాయి పట్టివేత

పోలీసుల అదుపులో నలుగురు నిందితులు

ప్రజాశక్తి-ఆనందపురం: ఒడిశా కొరాపుట్ నుంచి విశాఖకు రెండు కార్లలో గంజాయి తరలిస్తున్నారన్న పక్కా సమాచారంతో పోలీసులు నిఘా పెట్టి రూ.1.60లక్షల విలువైన 80కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిశాకు చెందిన ముగ్గురు, కేరళకు చెందిన ఒక నిందితుడిని అదుపులోకి తీసుకున్నారు. డిసిపి-1 మణికంఠ వెల్లడించిన వివరాల ప్రకారం, ఆనందపురం జాతీయ రహదారి బోయపాలెం సిగ్నల్ పాయింట్ వద్ద సిఐ టివి తిరుపతిరావు, ఎస్ఐలు సంతోష్, శివ, ఇతర సిబ్బంది నిఘా పెట్టి తనిఖీలు నిర్వహించిన పోలీసులకు ఒడిశా కొరాపుట్ జిల్లా కొట్టంగి గ్రామం నుండి విశాఖ గంజాయి తరలిస్తున్న రెండు కార్లు పట్టుబడ్డాయి. తనిఖీ చేయగా రెండు కార్లలో 46 ప్యాకెట్లలో 80కిలోల గంజాయి పట్టుబడింది. నలుగురు నిందితులను అదుపులోకి తీసుకున్నారు. ఒడిశా నుంచి విశాఖకు ఇక్కడి నుంచి కేరళకు దీన్ని తరలిస్తున్నట్లు పోలీసుల ప్రాథమిక పరిశీలనలో వెల్లడైంది. చాకచక్యంగా గంజాయిని పట్టుకుని సిబ్బందిని డిసిపి మణికంఠ అభినందించారు.

ప్యాకేజీ, పరిహారం చెల్లించాలని వినతి

ప్రజాశక్తి -నక్కపల్లి: వైజాగ్ - చెన్నై ఇండస్ట్రీల్ కారిడార్ నిర్వాసితులకు 2013 భూసేకరణ చట్ట ప్రకారం పరిహారం, ప్యాకేజీ చెల్లించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం.అప్పలరాజు, దోనివానిలక్ష్మీపురం ఎంపీటీసీ మాజీ సభ్యులు గింజాల వెంకట రమణ కోరారు. బుధవారం దోనివానిలక్ష్మీపురం గ్రామానికి విచ్చేసిన రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్యే గొల్ల బాబూరావు, ఎంపీ బి.వి.సత్యవతి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులకు వినతి పత్రం అందజేశారు. మండలంలో రాజయ్యపేట, బుచ్చిరాజుపేట, చందనాడ, వేంపాడు, డిఎల్ పురం రెవిన్యూ గ్రామాల్లో ప్రభుత్వం ఏపీఐఐసీ ద్వారా వైజాగ్ - చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు 5,500 ఎకరాలు భూములు సేకరించడం జరిగిందన్నారు. కుటుంబాలలో 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి రూ.15 లక్షల ప్యాకేజీ, మత్స్యకారుల ఉపాధికి ఫిషింగ్ జెట్టి నిర్మించాలని కోరారు. అనకాపల్లి జిల్లా పర్యటనకు వస్తున్న ముఖ్యమంత్రి జగన్ దృష్టికి నిర్వాసితుల సమస్యలు తీసుకువెళ్లి న్యాయం చేయాలని కోరారు. రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, సర్పంచ్ కిల్లాడ కృష్ణ, నాయకులు లొడగల చంద్రరావు, సూరకాసుల గోవిందరావు పాల్గొన్నారు.

మహిళా హక్కుల సాధనకు ఉద్యమిద్దాం

ప్రజాశక్తి -గాజువాక : మహిళల హక్కుల సాధనకు ఐక్యంగా ఉద్యమిద్దామని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల పిలుపునిచ్చారు. బుధవారం కొత్త గాజువాక కూడలిలో మహిళా దినోత్సవం నిర్వహించారు. ఎన్ఎఫ్ఐడబ్ల్యు పతాకాన్ని ఆవిష్కరించిన విమల మాట్లాడుతూ, దేశంలో మహిళలపై అఘాయిత్యాలు, దాడులు, హత్యలు నిత్యకృత్యమయ్యాయని, వీటిని నియంత్రించడంలో పాలక ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఆవేదన వెలిబుచ్చారు.

గంగవరం ఉక్కు నిర్వాసిత కాలనీలో...

గంగవరం ఉక్కు నిర్వాసిత కాలనీలో ఎన్ఎఫ్ఐడబ్ల్యు ఆధ్వర్యాన అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని సమాఖ్య పతాకాన్ని పి. దానాయమ్మ అవిష్కరిచారు. సమాఖ్య రాష్ట్ర అధ్యక్షురాలు అత్తిలి విమల, నేతలు కె.వనజాక్షి, పిల్లా సూర్యపద్మ, గాయత్రి, వై. పెంటమ్మ,, పి..ముత్యాలమ్మ పాల్గొన్నారు..

వాలంటీర్ల భర్తీకి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు

ప్రజాశక్తి -భీమునిపట్నం: మండలంలోని పెద నాగమయ్యాాలెం, అమనాం, చేపలుప్పాడ, తాటితూరుగ్రామ పంచాయతీల్లో ఖాళీగా ఉన్న వాలంటీర్ పోస్టుల భర్తీకి ఈ నెల 8,9 తేదీల్లో ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవచ్చని ఎంపిడిఒ డాక్టర్ వి జానకి తెలిపారు. పెద నాగమయ్యపాలెంలో నాలుగు, అమనాం, చేపలుప్పాడ, తాటితూరుల్లో ఒక్కో పోస్టుకు దరఖాస్తులను స్వీకరించి, 10న పరిశీలన, 11న ఇంటర్వ్యూలు, 12న నియామకపత్రాలను అందజేస్తామన్నారు.

జగనన్న కాలనీలో బోరు ఏర్పాటు

ప్రజాశక్తి -ఆనందపురం: మండలంలోని బంటుపల్లి పంచాయతీ జగనన్న కాలనీలో మంచినీటి బోరును సర్పంచ్ కోన పైడిరాజు శ్రీను ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు ఆదేశాలతో మండల పరిషత్ నిధులను బోర్లు ఏర్పాటుకు మంజూరు చేశారు. కార్యక్రమంలో వైసిపి నేత కోన శ్రీనివాసరావు, విఆర్పి బంటుపల్లి శ్రీను, చందక అప్పలరాజు, రాజు, దుర్గా నరసింహనాయుడు పాల్గొన్నారు.

31 మందికి స్కూల్ బ్యాగ్‌ల పంపిణీ

ప్రజాశక్తి -భీమునిపట్నం : మండలంలోని చిప్పాడ జెడ్‌పి హైస్కూల్‌లో 31 మంది విద్యార్థినులకు బుధవారం నాందీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో స్కూల్ బ్యాగ్‌లు, రెయిన్‌కోట్‌లు, కంపాస్ బాక్సులు, పెన్నులు, పెన్సిళ్లు,నోట్ పుస్తకాలు అందజేశారు. ఇన్‌ఛార్జి హెచ్ఎం ఎస్ విజయ కుమార్, ఉపాధ్యాయులు రేఖ అప్పారావు, హేమసుందర్, నాందీ ఫౌండేషన్ ప్రతినిధులు లక్ష్మీ, రాజేశ్వరి, అహల్య పాల్గొన్నారు

నేడు కాపులుప్పాడలో ఆరోగ్య సురక్ష శిబిరం

ప్రజాశక్తి -భీమునిపట్నం : జివిఎంసి నాలుగో వార్డు కాపులుప్పాడ సచివాలయం ఆవరణలో ఈనెల 7న గురువారం రెండోవిడత జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం నిర్వహించనున్నట్లు జెడ్‌సి కె.కనక మహాలక్ష్మి తెలిపారు.ఉదయం 9 నుంచి సాయంత్రం 5 గంటల వరకు నిర్వహించే శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా గౌరీపరమేశ్వరుల నిమజ్జనం

ప్రజాశక్తి-గొలుగొండ: మండలంలోని రావణాపల్లి గ్రామంలో గౌరీపరమేశ్వరుల ఊరేగింపును బుధవారం ఘనంగా నిర్వహించారు. అనంతరం రావణాపల్లి రిజర్వాయర్‌లో నిమజ్జనం చేశారు. పీఎసీఎస్ అధ్యక్షులు కిలపర్తి పెద్దిరాజు, ఏఎంసి చైర్మన్ కొల్లు సత్యనారాయణ, కొల్లు చినతాతలు, కొల్లు బైరాగి పాల్గొన్నారు.

గీతంలో ఘనంగా త్యాగరాజ ఆరాధనోత్సవం

త్యాగరాజ కృతులను ఆలపిస్తున్న గీతం విద్యార్థులు

ప్రజాశక్తి -మధురవాడ : గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్‌కు అనుబంధంగా ఉన్న ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగం ఆధ్వర్యంలో బుధవారం త్యాగరాజ ఆరోధనోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రముఖ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, సంగీత కళాసాగర అవార్డు గ్రహీత ముట్నూరి జయలక్ష్మి ఉత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సంగీతం, నృత్యం వంటి లలిత కళలలో భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు అంతర్లీనంగా ఉన్నాయన్నారు. యువత లలిత కళలను నేర్చుకోవడం వల్ల జీవతాన్ని ఉన్నతంగా మలుచుకోవచ్చునన్నారు. సంగీతం ద్వారా గణిత శాస్త్రంపై పట్టు లభిస్తుందన్నారు. త్యాగరాజ కృతులు ప్రపంచ వ్యాప్త గుర్తింపు పొందాయన్నారు. స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సైన్సెస్ డీన్ ప్రొఫెసర్ బండి కామయ్య మాట్లాడుతూ యువత లలిత కళల పట్ల ఆసక్తి పెంచుకోవడం అభినందనీయమని, గీతంలో ప్రవేశం పొందే ఇంజనీరింగ్, ఫార్మశీ, మేనేజ్మెంట్, సైన్స్, లా, నర్సింగ్, ఆర్కిటెక్చర్, ఎంబిబిఎస్ విద్యార్థులెవరైనా లలిత కళల పట్ల ఆసక్తి చూపితే తాము ఉచిత శిక్షణనిస్తామన్నారు. ఈ సందర్భంగా ఫైన్ అండ్ పెర్ఫార్మింగ్ ఆర్ట్స్ విభాగాధిపతి డాక్టర్ అముక్త మాల్యద ఆధ్వర్యంలో ఎందరో మహానుభావులు పంచరత్న కీర్తనకు విద్యార్థి బృందం కూచిపూడి, భరతనాట్యం మోహినీఅట్టం నృత్య ప్రదర్శనలు అలరించాయి, జిమ్సర్ వైద్యకళాశాల రేడియాలజీ విభాగం అధిపతి డాక్టర్ బికె దుర్గాప్రసాద్ శిష్యురాలు వీణాధరితో కలసి వీణపై త్యాగరాజ కృతులను పలికించి ఆకట్టుకున్నారు. నిఖితాశ్రీవల్లీ మాలిని పర్యవేక్షణలో గీతం విద్యార్థులు పలు త్యాగరాజ కృతులను ఆలపించారు. ఆనంద శ్రీహరి మదంగం, లక్ష్మి ప్రసన్న వయోలిన్ సహకారాన్ని అందించారు. గీతం విశ్వవిద్యాలయంలో తొలిసారి త్యాగరాజ ఆరాధనోత్సవాలను నిర్వహించిన కమిటీని గీతం అధ్యక్షుడు శ్రీభరత్ అభినందించారు.

డిక్లరేషన్‌తో బిసిలకు సామాజిక న్యాయం

ప్రజాశక్తి -నక్కపల్లి: తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ బిసి డిక్లరేషన్ విడుదల చేసి బిసిలకు సామాజిక న్యాయం చేశారని తెలుగుదేశం పార్టీ పోలిట్ బ్యూరో సభ్యురాలు, మాజీ ఎమ్మెల్యే వంగలపూడి అనిత అన్నారు.నక్కపల్లిలో క్రిష్ టౌన్ షిప్ లో ఆమె స్వగృహంలో బుధవారం బిసి నాయకులతో కలిసి ఆమె మాట్లాడారు. బిసి వర్గీయుల్లో చాలామంది కులవృత్తులు చేసుకుంటూ 50 ఏళ్లకే పనులు చేసుకోలేక ఇబ్బందులు పడుతూ ఉంటారని వారందరికీ ఫించన్ ఎంతగానో ఉపయోగపడుతుం దన్నారు.ఈ కార్యక్రమంలో టిడిపి బిసి నాయకులు దేవర సత్యనారాయణ, గింజాల లక్ష్మణరావు, లాలం కాశీ నాయుడు, వెంకటరమణ, తాతారావు పాల్గొన్నారు.

బిసి డిక్లరేషన్‌పై హర్షం

బుచ్చయ్యపేట : టిడిపి, జనసేన పార్టీలు బిసిల కోసం డిక్లరేషన్ ప్రకటించడం పట్ల టిడిపి చోడవరం నియోజకవర్గం ఇన్‌ఛార్జి బత్తుల తాతయ్యబాబు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం ఆయన స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బీసీలకు 50 సంవత్సరాలకే పింఛను, సామాజిక పింఛన్లు నెలకు రూ.4వేలకు పెంపు, పెళ్లి కానుక రూ.లక్షకు పెంపు వంటి ఎన్నో సంక్షేమ కార్యక్రమాలు ఇందులో ప్రకటించారని తెలిపారు.

వైసిపి హయాంలో బీసీలకు అన్యాయం

కశింకోట : రాష్ట్రంలో అత్యధిక జనాభా ఉన్న బీసీలకు వైసీపీ హయాంలో తీవ్రమైన అన్యాయం జరిగిందని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం మహిళా అధ్యక్షురాలు పెదపాటి కళ్యాణి అన్నారు. కశింకోటలో బుధవారం ఆమె విలేకరులతో మాట్లాడుతూ టిడిపి హయాంలో బీసీలకు 34 శాతం రిజర్వేషన్ ఉంటే, వాటిని వైసిపి ప్రభుత్వం 24 శాతానికి కుదించిందని విమర్శించారు. బీసీలకు పూర్వవైభం రావాలంటే టిడిపి జనసేన ఉమ్మడి ప్రభుత్వాన్ని గెలిపించుకోవలసిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో సంఘం నాయకులు మొల్లి రమణబాబు, పిల్లల శంకర్, కృష్ణంనాయుడు, సిహెచ్ జగ్గప్పారావు, సిమ్మా శ్రీను పాల్గొన్నారు.

నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-సబ్బవరం : రానున్న ఎన్నికలలో ఓటర్లు నిర్భయంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని సిఐ పిన్నింటి రమణ తెలిపారు. ఎన్నికల దృష్ట్యా సమస్యాత్మక గ్రామాలలో శాంతి భద్రతలను పరిరక్షించి శాంతియుత ఎన్నికలు నిర్వహణకు జిల్లా ఎస్పీ మురళీకష్ణ ఆదేశాల మేరకు బుధవారం అసకపల్లి, పైడివాడ, గొల్లలపాలెం, నంగినార పాడు, వెదుళ్ల నరవ, గంగవరం గ్రామాలలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఎస్.ఐ ధనుంజయ్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ సమావేశం

ప్రజాశక్తి- అనకాపల్లి : అనకాపల్లి సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ నెలవారి సమావేశం బుధవారం అధ్యక్షులు గౌరీపతి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో విశాఖపట్నం ఎల్‌వి ప్రసాద్ కంటి హాస్పిటల్ కోఆర్డినేటర్ కాత్యాయిని నేత్రదానంపై అవగాహన కల్పించారు. అనంతరం మార్చిలో జన్మదిన వేడుకలు జరుపుకుంటున్న సుమారు 15 మంది సభ్యులకు జన్మదిన వేడుకలు జరిపించి కేక్ కట్ చేశారు. ఈ సమావేశంలో విఎల్‌ఎం శర్మ, విల్లూరి సత్యనారాయణ, డాక్టర్ ఎంబివి స్వామి పాల్గొన్నారు.

ఎస్‌బిఐ సేవలపై కళాజాతా

ప్రజాశక్తి-గొలుగొండ: బ్యాంక్ లావాదేవీలు, ఆన్‌లైన్ మోసాల పట్ల వినియోగదారులు అప్రమత్తంగా ఉండాలని గొలుగొండ ఎస్‌బిఐ మేనేజర్ గిరిబాబు సూచించారు. బుధవారం గొలుగొండ బ్రాంచ్ వద్ద కళాజాతా ప్రదర్శనతో వినియోగదారులకు అవగాహన కల్పించారు. బ్యాంకు అమలు చేస్తున్న బీమా, రుణాలు, చెల్లింపులు విధానాలపై అవగాహన కల్పించారు.

ఘనంగా ఫేర్‌వెల్ వేడుకలు

ప్రజాశక్తి-గొలుగొండ: మేజర్ పంచాయతీ ఏఎల్‌పురం హైస్కూల్‌లో హెచ్ఎం నాగభూషణం అధ్వర్యంలో బుధవారం ఫేర్‌వెల్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

జగనన్న సురక్ష వైద్యశిబిరం

ప్రజాశక్తి-నర్సీపట్నం టౌన్: మున్సిపాలిటీ 16వ వార్డులో బుధవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్యశిబిరం నిర్వహించారు. రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. కౌన్సిలర్ జగదీశ్వరి, మున్సిపల్ కమిషనర్ పూడి రవిబాబు, డాక్టర్ మాధురి పాల్గొన్నారు

చెత్త బుట్టల పంపిణీ

ప్రజాశక్తి -రావికమతం: కవగుంట గ్రామంలో ప్రజలకు సర్పంచ్ దాసరి సూర్య కుమారి చెత్త బుట్టలను పంపిణీ చేశారు. చెత్తా చెదారం ఎక్కడబడితే అక్కడ వేయకుండా, బుట్టల్లో వేసి గ్రీన్ అంబాసిడర్ వాహనానికి అందజేయాలన్నారు.

విద్యుత్ షాక్‌తో కాంట్రాక్టు కార్మికుడు దుర్మరణం

శాఖాపరమైన నిర్లక్ష్యమే కారణమని కుటుంబసభ్యుల ఆరోపణ

మృతుడు ఆనంద్ (ఫైల్)

షాక్‌కు గురైన ఆనంద్‌కు సపర్యలు చేస్తున్న సహచరులు

ప్రజాశక్తి- ఆనందపురం: విద్యుత్‌శాఖ నిర్లక్ష్యంతో ఒక కాంట్రాక్టు కార్మికుడు దుర్మరణం పాలైన ఘటన బుధవారం మండలంలోని మామిడిలోవ గ్రామంలో చోటుచేసుకుంది. వివరాలివి. చందక గ్రామానికి చెందిన రెడ్డి ఆనంద్(40) విద్యుత్ కాంట్రాక్టర్ల వద్ద కూలిపనులు చేస్తూ జీవనోపాధి పొందుతున్నాడు. బుధవారం మామిడిలోవ వద్ద విద్యుత్ లైన్ల మరమ్మతు పనులకు వెళ్లాడు. ఎల్‌సి తీసుకుని, స్తంభంపైకెక్కి పనులు చేస్తుండగా, విద్యుత్ ఛార్జ్ చేయడంతో షాక్‌కు గురై స్తంభంపై నుంచి హోర్డింగ్‌పై పడిపోయాడు. ఈ ఘటనలో షాక్‌తో కాలినగాయాలతోపాటు, కింద పడడంతో తీవ్రగాయాలయ్యాయి. 108వాహనంలో మెడికవర్ ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ ఆరోగ్యం విషమించి మృత్యువాత పడ్డాడు. అందిన ఫిర్యాదు మేరకు సిఐ తిరుపతిరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతుడు ఆనంద్‌కు భార్య, ఇద్దరు పిల్లలున్నారు. కాగా విద్యుత్‌శాఖ నిర్లక్ష్యం వల్లే ఆనంద్ మృతి చెందాడని కుటుంబసభ్యులు ఆరోపిస్తున్నారు.ఆనంద్ మృతితో చందకలో విషాదఛాయలు అలుముకున్నాయి.

సమస్యల పరిష్కారానికి గ్రీవెన్స్

ప్రజాశక్తి-సీతమ్మధార: ఉత్తర నియోజకవర్గంలో ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా బుధవారం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త కెకె రాజు గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా నియోజకవర్గంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చి ప్రజల సమస్యలను నేరుగా విన్నారు. అర్జీలను స్వీకరించి, సంబంధిత అధికారులతో మాట్లాడి కొన్నింటిని అక్కడికక్కడే పరిష్కరించారు. మిగతా సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

వైభవంగా శివ కల్యాణం

ప్రజాశక్తి -పద్మనాభం. మండలంలోని వీకే పాలెం శివాలయంలో ఏటా ఆనవాయితీగా నిర్వహిస్తున్న శివకల్యాణాన్ని బుధవారం ఆలయ పురోహితులు, గ్రామపెద్దలు, మహిళలు ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో పెళ్లిపందిరి వేసి భక్తిశ్రద్ధలతో వేడుకను నిర్వహించారు.

180 మందికి ఉచిత వైద్యసేవలు

ప్రజాశక్తి -పద్మనాభం: మండలంలోని పొట్నూరు గ్రామంలో గీతం ఆస్పత్రి ఆధ్వర్యంలో బుధవారం మెగా ఉచిత వైద్యశిబిరాన్ని నిర్వహించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కోరాడ రమణ ఆధ్వర్యంలో నిర్వహించిన శిబిరానికి విశేష స్పందన వచ్చింది. 180 మంది రోగులకు వైద్యపరీక్షలు చేసి ఉచితంగా మందులు అందజేశారు. టిడిపి నేతలు నగేష్ కుమార్, సత్యనారాయణ, ఎర్నాయుడు పాల్గొన్నారు

శివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి

ప్రజాశక్తి -మునగపాక : ఈనెల 8న జరిగే మహాశివరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు స్థానిక పాలేశ్వర భీమేశ్వర దేవస్థాన అర్చకులు వెలవలపల్లి కోటేశ్వర స్వామి తెలిపారు. శివాలయంలో విశేష అభిషేకాలు, కుంబాభిషేకాలు, కోలాటం, కూచిపూడి, భరతనాట్య ప్రదర్శనలు, రుద్రాభిషేకం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు.

అనకాపల్లి : అనకాపల్లి గవరపాలెం కోటవీధి భోగలింగేశ్వర స్వామి మహా శివ రాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రికను బుధవారం ఎంపీ సత్యవతమ్మ ఆవిష్కరించారు. కార్యక్రమం ఆలయ చైర్మన్ ఆళ్ల నాగేశ్వరరావు, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

అయ్యన్న ప్రచారం ప్రారంభం

ప్రజాశక్తి-మాకవరపాలెం: టిడిపి పాలనకు చరమగీతం పాడాలని మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు కోరారు. మండలంలోని లచ్చన్నపాలెం గ్రామంలో ఎన్నికల ప్రచారాన్ని బుధవారం ప్రారంభించారు. అనంతరం అయ్యన్న మాట్లాడుతూ, ఎప్పుడు తన ఎన్నికల ప్రచారాన్ని ఈ గ్రామం నుంచే ప్రారంభించడం ఆనవాయితీగా వస్తుందన్నారు తెలుగు దేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతకాయల విజయ్, నర్సీపట్నం చింతకాయల రాజేష్ బాబు, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఆర్‌వై.పాత్రుడు, లచ్చన్నపాలెం మాజీ సర్పంచ్ పోతల అప్పలనాయుడు, సర్పంచ్ పోతల రాంబాబు శెట్టిపాలెం సర్పంచ్ అల్లు రామనాయుడు పాల్గొన్నారు.